


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 29-01-2020 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 122 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### చారిత్రక అన్యాయాలను సరిచేసేందుకే

# పౌరసత్వ సవరణ చట్టం

- పాక్‌లో ముస్లిమేతరులపై వివక్ష?
- భారత ప్రధాని నరేంద్ర మోడీ



న్యూఢిల్లీ: చారిత్రక అన్యాయాన్ని సరి చేయాలనే ఉద్దేశంతోనే తాము పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకొచ్చామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెల్లడించారు. ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మగా భావించే భారత్‌లో మతోన్మాదాన్ని ప్రేరేపించడానికి కారణమైన వారిని విచారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. భారత్‌లో పౌరసత్వ సవరణ చట్టం అమలు చేయడానికి వ్యతిరేకిస్తోన్న ఆందోళనకారులు.. పాకిస్తాన్‌లో నివసించే మైనారిటీలకు న్యాయాన్ని అందించగలరా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను టార్గెట్‌గా చేసుకుని.. మంగళవారం దేశ రాజధానిలో ఏర్పాటు చేసిన నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) కార్యక్రమానికి ప్రధానమంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తన ప్రసంగంలో ఆయన ప్రధానంగా పౌరసత్వ సవరణ చట్టాన్ని ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనల్లో తరువాయి 2లో..



## 'స్పందన'పై సమీక్ష

- 11 లక్షల మందికి విద్యావినతి దీవెన
- ఇళ్ల పట్టాల విషయం డేటాతో సరిచూసుకోండి
- ఫిబ్రవరి 1 నుంచి వైఎస్ఆర్ కంటి వెలుగు
- మధ్యాహ్న భోజన పథకం క్వాలిటీ తగ్గకూడదు
- ఇకపైనుంచి ఇసుక డోర్ డెలివరీ ప్రారంభం

తాడేపల్లి: కొత్త పెన్షన్లను ఫిబ్రవరి 1 నుంచి పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఫిబ్రవరి 15 కల్లా ఇళ్ల పట్టాల లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశాలు జారీచేశారు. తాను గ్రామాలకు వెళ్లినప్పుడు అర్హుల జాబితాను తనిఖీ చేస్తానని.. అర్హులైన వారికి స్థలం కేటాయించ తరువాయి 2లో..

## అద్వైత సిద్ధాంతాన్ని విస్తృతం చేయడమే శారదాపీఠం ఏకైక లక్ష్యం

- లోకకళ్యాణార్థం, దేశరక్షణార్థమే యజ్ఞయాగాదులు
- శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి పర్యవేక్షణలో చురుగ్గా ఏర్పాట్లు
- హాజరు కానున్న వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు
- వేదపండితులచే గురుపూజ, హవనం, శాస్త్ర మహాసభలు
- ప్రముఖ భాగవతులు విఠల్ దాస్ మహారాజ్ భజనలు ప్రత్యేక ఆకర్షణ
- తెలుగు రాష్ట్రాల్లో ఆధ్యాత్మిక విప్లవానికి నాంది విశాఖ శ్రీ శారదాపీఠం
- వార్షికోత్సవ ఏర్పాట్లను వివరించిన పీఠ ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి




పెందుర్తి : ఈ నెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 8వ తేదీ వరకు విశాఖ శ్రీ శారదాపీఠం వార్షికోత్సవ వేడుకలను పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి తెలిపారు. వార్షికోత్సవాలను ఐదు రోజుల పాటు వేడుకగా నిర్వహించేందుకు తగ్గ ఏర్పాట్లు చేసామన్నారు. వార్షికోత్సవాల్లో భాగంగా లోక కళ్యాణార్థం, దేశ రక్షణార్థం పలు యజ్ఞయాగాదులను చేపడుతున్నట్లు వివరించారు. ఇందులో పీఠం అధిష్టాన దేవతగా ఉన్న రాజశ్యామల అమ్మవారి యాగంతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహణలో తరువాయి 2లో..

## మంత్రి మేకపాటికి నూతన బాధ్యతలు



అమరావతి : ఏపీ పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి మంగళవారం స్కిల్ డెవలప్‌మెంట్, ట్రైనింగ్‌శాఖల బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్కిల్ డెవలప్‌మెంట్ ఉన్నతాధికారులతో మంత్రి గౌతమ్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు.

## భారత్‌లో తొలి అండర్‌వాటర్ మెట్రో సిద్ధం..



కోల్‌కతా : హుగ్లీ నదిని దాటుతూ పరుగులు పెట్టే తొలి అండర్‌వాటర్ మెట్రో ఈస్ట్-వెస్ట్ ప్రాజెక్టును కోల్‌కతా మెట్రో రైల్ కార్పొరేషన్ త్వరలో పట్టాలెక్కించనుంది. 1984లో చేపట్టిన ప్రాజెక్టుకు విస్తరణగా ముందుకొచ్చిన భారత్‌లో తొలి అండర్ వాటర్ మెట్రో ఎన్నో అవాంతరాలు, వ్యయ అంచనాలను అధిగమిస్తూ మార్చి 2022 నాటికి అందుబాటులోకి రానుంది. భారత రైల్వే బోర్డు నుంచి చివరి వాయిదాగా రూ 20 కోట్లు మెట్రో రైల్ అథారిటీకి అందనుండగా విస్తరణలో భాగంగా చేపట్టిన అండర్‌వాటర్ మెట్రో పనులు తుది దశకు చేరుకున్నాయి. దాదాపు రూ 10,000 కోట్లతో తరువాయి 2లో..

## కరోనా వైరస్‌పై మంత్రి నాని సమీక్ష..

- ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు



అమరావతి : ప్రపంచాన్ని వణికిస్తోన్న కరోనా వైరస్‌పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందస్తు చర్యల్లో భాగంగా కరోనా వైరస్‌పై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇప్పటివరకు కరోనా వైరస్‌కు సంబంధించి రాష్ట్రంలో ఒక్క కేసు కూడా నమోదు కాలేదని చెప్పారు. కరోనా వైరస్‌పై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బోధన ఆస్పత్రులు, జిల్లా ఆస్పత్రుల్లో 5 పడకలతో కూడిన ప్రత్యేక వార్డును ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. అలాగే ప్రతి ఆస్పత్రిలో కూడా వెంటిలేటర్లు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కరోనా వైరస్‌పై తక్షణమే ప్రత్యేక నోడలు అధికారిని నియమించాలన్నారు.




## విశాఖలో కడప బ్యాచ్ కబ్జా!

ఎంపీ రామ్మోహన్ నాయుడు



అమరావతి: విశాఖలో కడప రాజకీయం ప్రారంభమైందని, నగరంలో ఖాళీ స్థలాలను కడప బ్యాచ్ అప్పుడే కబ్జా చేస్తోందని టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ విశాఖలో దౌర్జన్యాలు పెరిగి పోతున్నాయని, ప్రజలు భయ పడుతున్నారని అన్నారు. విశాఖ అభివృద్ధిపై బహిరంగచర్చకు తాము సిద్ధమన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు తరువాయి 2లో..



## భీమిలి హిందూధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు షణ్ముఖరావు అధికారులకు మెమోంటో బహూకరణ



భీమునిపట్నం ; భీమునిపట్నం తహసీల్దార్ కె.వెంకట ఈశ్వరరావుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారిచే ఉత్తమ ఎన్నికల అధికారిగా అవార్డు అందజేశారు. దీనిని పురస్కరించుకుని భీముని పట్నం హిందూధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు మైలపల్లి షణ్ముఖ రావు వారిని అభినందిస్తూ మెమోంటో బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ చేతుల మీదుగా కూడా ఈశ్వర రావుకు ఉత్తమ సేవా పథకం అవార్డును బహూకరించారని తెలియజేసారు. కావున భీమిలీలో పనిచేస్తున్న అధికారులు రాష్ట్ర మంత్రి వర్యులు అవంతి శ్రీనివాసరావుకు ఇంకా పేరు ప్రతిష్ఠలు తెచ్చే విదంగా కృషి చేయాలని ఆశిస్తూ భీమిలీ లో విధులు నిర్వర్తిస్తున్న జోనల్ కమిషనర్ గోవింద రావుకు ఎం.పి.డి.ఓ వెంకటరమణకు, సి.ఐ జి.శ్రీనివాసరావుకు కూడా షణ్ముఖరావు మెమోంటోలు అందజేశారు.

## ఎస్సీ, ఎస్టీ, బిసి కాపు కార్పొరేషన్ల రుణాలకు నిధులు ఇవ్వాలి



ఎఒకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : ఎస్సీ, ఎస్టీ, బిసి, కాపు వివిధ కార్పొరేషన్ల, ఆదరణ రుణాలకు నిధులు సమకూర్చాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.రాధాకృష్ణ కోరారు. మంగళవారం ఆర్డీవో కారా ్యలయ ఇన్‌చార్జ్ పరిపాలనాధికారి సూర్య నారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ నిరుద్యో గులకు స్వయం ఉపాధి కోసం ఎస్సీ, ఎస్టీ, బిసి, కాపు కార్పోరేషన్ల ఇంటర్వ్యూలు నిర్వహించి సబ్సిడి రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధి తోడ్పాటు చేయడం ప్రభుత్వం బాధ్య తగా తీసుకోవాలన్నారు. 2018-2019 సంవత్సరంకు నిధులు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల లబ్ధి కోసం పసుపు, కుంకుమ పథకంకు మళ్లించారన్నారు. అలాగే 2019-20 సంవత్సరంలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి పథకానికి మళ్లించి నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టారన్నారు. కావున తక్షణమే ఎస్సీ, ఎస్టీ, బిసి, కాపు కార్పోరేషన్ల నిధులు మంజూరు చేసి నిరు ద్యోగులకు ఆదుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో ఆదరణ పథకం ద్వారా వృత్తి లబ్ధిదారులకు పనిముట్లు ఇవ్వడానికి డిపాజిట్లు కట్టించు కున్నారన్నారు. ఆ లబ్ధిదారులకు ఈ ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన నాయ కులు పి.బాలరాజు, జమీలు, భరత్‌కుమార్ పాల్గొన్నారు.

## నేటి నుంచి గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు

కోటవురట్ల : మండలంలోని బికెపల్లి గ్రామంలో ఈ నెల 29వ తేదీ నుంచి వచ్చే నెల 1వ తేదీ వరకు గౌరీపరమేశ్వరుల తీర్థ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ పెట్ల వెంకటరమణ, గ్రామ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ రోజు ఉదయం పది గంటలకు స్వామివార్లను బయట ప్రతిష్టించడం, భాజా భజంత్రిలతో అభిషేకాలు, పూజలు నిర్వహిస్తామన్నారు. అదే రోజూ రాత్రి జోనల్ స్థాయి డ్యాన్స్ పోటీలు ఉంటాయన్నారు. 30న సామ్రాట్ అనే సాంఘిక నాటకం, 31వ తేదీ సాయంత్రం డ్యాన్స్ ప్రోగ్రామ్, చిన్నారుల కోలాటాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. 1వ తేదీన అమ్మవారికి సారెతో ఊరేగిస్తూ కోనేరులో నిమజ్జనం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అనంతరం భారీ అన్న సంతర్పణ చేపడతామని పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు తీర్థ మహోత్సవంలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

### బజాజ్ ఫైనాన్స్ నుంచి తొలి సిస్టమేటిక్ డిపాజిట్ ప్లాన్

విశాఖపట్నం : ప్రముఖ బజాజ్ ఫిన్ సెర్వ్ కు చెందిన బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తాజాగా సిస్టమేటిక్ డిపాజిట్ ప్లాన్ ప్రవేశ పెట్టింది. ఈ సందర్భంగా బజాజ్ ఫైనాన్స్ లిమి టెడ్ రిటైల్ అండ్ కార్పొ రేట్ లైబిలిటీస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సచిన్ సిక్కా మాట్లాడుతూ సిస్టమేటిక్ డిపాజిట్ ప్లాన్ అనేది తొలిసారిగా ప్రవేశపెడుతున్న సేవింగ్స్ ప్లాన్ అని తెలిపారు. కాగా ఈ పథకంలో కేవలం రూ.5 వేలతో చేరవచ్చు. తద్వారా మంథ్లి ఇంట్రస్ట్ రేట్లను అందుకోవచ్చు. ఈ పథకాన్ని వినియోగదారులు తమకు ఇష్టమైన రీతిలో 12 నుంచి 60 నెలల కాల వ్యవధిలో ఎంపిక చేసుకోవచ్చు. దానికి అనుగుణంగా డిపాజిటర్ లబ్ధి పొందవచ్చు.

## పొగచెట్లపాలెం గ్రామంలో హిందూ ధర్మంపై అవగాహన



గొలుగొండ : గొలుగొండ మండలం పొగచెట్లపాలెం గ్రామంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న సమరసత బాలవికాస కేంద్రంలో పిల్లలు, తల్లిదండ్రులులతో కలసి మంగళవారం ఉదయం నర్సీపట్నం డివిజన్ ఎస్ఎస్ఎఫ్ నర్సీపట్నం డివిజన్ కన్వీనర్ దేముడు, గొలుగొండ మండల ధర్మప్రచారకులు ఐవి రమణ హిందూ ధర్మం గురించి, బాలవికాస కేంద్రంలో పిల్లల విద్య బుద్ధిల గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

## అద్వైత సిద్ధాంతాన్ని విస్తృతం చేయడమే శారదాపీఠం ఏకైక లక్ష్యం

మొదటి పేజీ తరువాయి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉత్తర పీఠాధిపతి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి

మానవుడి ధర్మ సమ్మతమైన కోరికలు నెరవేరేందుకు చేపట్టే చతుర్వేద హవనం కూడా ఉంటుందన్నారు. ఇవిగాకుండా విశ్వశాంతి యాగం, షణ్ముఖ యాగం, రుద్ర హోమం, మన్యుసూక్త హోమం, శ్రీ మేధా దక్షిణామూర్తి హోమం, శ్రీ లక్ష్మీగణపతి హోమాల నిర్వహణకు ఏర్పాట్లు చేసామని వివరించారు. వంశపారంపర్యంగా యథేశ్వరుని ఆరాధించే వేద విధ్వాంసుల చేతుల మీదుగా శాస్త్రోక్తంగా వీటిని చేపడుతున్నామన్నారు. హిందూ ధర్మ శాస్త్రాలు, వేద పరిరక్షణ కోసం చేపట్టే శ్రోత శాస్త్ర మహాసభలు వార్షికోత్సవాల్లో ప్రాధాన్యతను సంతరించుకుంటాయని, ఈ సభల్లో ప్రతిభను కనపరచే ఉత్తమ శాస్త్ర పండితునికి, శ్రాత పండితునికి స్వర్ణ కంకణధారణ చేయనున్నామని వివరించారు. వార్షికోత్సవాల్లో భాగంగా ప్రతిరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, ఇందులో ప్రముఖ భాగవతులు విఠల్ దాస్ మహారాజ్ భజన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా. తమిళనాడు, పలు ఉత్తరాది ప్రాంతాలకు చెందిన ప్రముఖులను వార్షికోత్సవాలకు ఆహ్వానించామన్నారు. హైందవ ధర్మ పరిరక్షణ, హిందూ ధర్మ వ్యాప్తి కోసం పాటుపడే విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాల వేదికను కూడా అందుకోసమే వినియోగించడం సంతోషాన్ని కలిగిస్తోందని ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి తెలిపారు. ఆదిశంకరాచార్యుని అద్వైత సిద్ధాంతాన్ని విస్తృతం చేయడమే పీఠం ముందున్న ఏకైక లక్ష్యమని తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ విశాఖ శారదాపీఠం ముందుందని, గిరిపుత్రులకు గోవులు, దుప్పట్లు, దివ్యాంగులకు వీల్ చైర్లు, సాధుసంతులకు వస్త్ర పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు ఎన్నో చేపట్టామన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఆధ్యాత్మిక విప్లవానికి నాంది పలికిన ఏకైక పీఠంగా విశాఖ శ్రీ శారదాపీఠం పేరు గడించడం ఆనందాన్నిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్చక ట్రైనింగ్ అకాడమీ డైరెక్టర్ కృష్ణ శర్మ, పీఠం ట్రస్టీలు రొబ్బి నివాస్, తిరుపతి రెడ్డి మరియు పలువురు అర్చకులు పాల్గొన్నారు.

***విశాఖ శ్రీ శారదాపీఠం వార్షికోత్సవాలు***

***30.01.2020 నుంచి 03.02.2020 వరకు రోజువారీ షెడ్యూలు***

జనవరి 30 (గురువారం): ఉదయం 8గంటలకు గురువందనంతో వార్షికోత్సవాలు ప్రారంభం

ఉదయం 8.30గంటలకు గణపతి పూజ, పుణ్యాహ వచనం, అగ్నిమధనం

ఉదయం 10గంటల నుంచి రాజశ్యామల యాగం, చతుర్వేద హవనం

సాయంత్రం 5 గంటలకు రాజశ్యామల స్వరూప శారద, చంద్రమౌళీశ్వరులకు పీఠపూజ

సాయంత్రం 6.30గంటలకు సాంసృతిక కార్యక్రమాల్లో భాగంగా పద్మశ్రీ శోభానాయుడుచే శ్రీనివాస కళ్యాణం నృత్యరూపకం

రాత్రి 7.30గంటలకు నీరాజన మంత్రపుష్పాలు, తీర్థ ప్రసాద వితరణ

జనవరి 31 (శుక్రవారం): ఉదయం 8 గంటలకు గురువందనం

ఉదయం 8.30గంటల నుంచి రాజశ్యామల యాగం, చతుర్వేద హవనం, విశ్వశాంతి యాగం, శ్రీ లక్ష్మి గణపతి హోమం, శ్రీ మేధా దక్షిణామూర్తి హోమం, మన్యుసూక్త హోమం

ఉదయం 8 గంటలకు శాస్త్రసభ ప్రారంభం(సాయంత్రం 6.30 గంటల వరకు)

సాయంత్రం 5 గంటలకు రాజశ్యామల స్వరూప శారద, చంద్రమౌళీశ్వరులకు పీఠపూజ

సాయంత్రం 6.30గంటలకు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా అన్నమయ్య సంకీర్తనా సౌరభంపై సుప్రసిద్ధ గాయనీ గాయకులు శ్రీమతి సునీత, చందనా బాల కళ్యాణి, నేమాని పార్థసారధి, శరత్ సంతోష్, సత్య యామిని, శ్రీ జ్యోశ్యుభట్ల రాజశేఖర లచే సంగీత కార్యక్రమం

రాత్రి 7.30గంటలకు నీరాజన మంత్ర పుష్పాలు, తీర్థ ప్రసాద వితరణ

ఫిబ్రవరి 1(శనివారం): ఉదయం 7.30 గంటలకు గురువందనం

ఉదయం 8.30గంటల నుంచి రాజశ్యామల యాగం, చతుర్వేద హవనం, రుద్రహోమం

ఉదయం 8గంటల నుంచి శాస్త్రసభ

సాయంత్రం 5 గంటలకు రాజశ్యామల స్వరూప శారద, చంద్రమౌళీశ్వరులకు పీఠపూజ

సాయంత్రం 6 గంటలకు శాస్త్రసభ ముగింపు కార్యక్రమం.

ఉత్తమ శాస్త్ర పండితునికి పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి, స్వాత్మానందేంద్ర సరస్వతి చేతుల మీదుగా స్వర్ణ కంకణ ధారణ

సాయంత్రం 6.30గంటలకు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ప్రముఖ భాగవతులు విఠలదాస్ మహారాజ్ భజన్స్

రాత్రి 7.30గంటలకు నీరాజన మంత్ర పుష్పాలు, తీర్థప్రసాద వితరణ

ఫిబ్రవరి 2(ఆదివారం): ఉదయం 7.30గంటలకు గురువందనం

ఉదయం 8.30గంటల నుంచి రాజుశ్యామల యాగం, చతుర్వేద హవనం, షణ్ముఖ యాగం

ఉదయం 9గంటల నుంచి శ్రోత శాస్త్ర మహాసభ ప్రారంభం

మధ్యాహ్నం 4గంటలకు రాజశ్యామల స్వరూప శారద, చంద్రమౌళీశ్వరులకు పీఠపూజ

సాయంత్రం 5 గంటలకు సుబ్రహ్మణ్య స్వామి రథోత్సవం. శారదాపీఠం నుంచి బీఆర్ఎస్ రోడ్డు మీదుగా తిరిగి పీఠం ప్రాంగణం వరకు

సాయంత్రం 6 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సుప్రసిద్ధ నాట్య కళాకారిణి పద్మజారెడ్డి చే అష్టలక్ష్మీ వైభవంపై నృత్యరూపకం

రాత్రి 7.30గంటలకు వల్లీ కళ్యాణం

రాత్రి 8.30గంటలకు నీరాజన మంత్ర పుష్పాలు, తీర్థప్రసాద వితరణ

ఫిబ్రవరి 3 (సోమవారం): ఉదయం 7.15 గంటలకు గురువందనం

ఉదయం 8.30గంటల నుంచి రాజశ్యామల యాగం, చతుర్వేద హవనం

ఉదయం 10.30 గంటలకు శ్రాత శాస్త్ర మహాసభ ముగింపు కార్యక్రమం. ఉత్తమ శ్రాత పండితునికి పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి, స్వాత్మానందేంద్ర సరస్వతి చేతుల మీదుగా స్వర్ణ కంకణ ధారణ

ఉదయం 11.30 గంటలకు మహా పూర్ణాహుతి

మధ్యాహ్నం 12 గంటలకు మహాప్రసాద వితరణ

మొదటి పేజీ తరువాయి

## చారిత్రక అన్యాయాలను సరిచేసేందుకే పౌరసత్వ సవరణ చట్టం

కాంగ్రెస్ నాయకుల హస్తం ఉందని మోడీ పరోక్షంగా ఆరోపించారు.

ముస్లిమేతరులకు పాకిస్తాన్‌లో టాయ్‌లెట్లను కడిగే పని అప్పగించే ప్రయత్నం..

పాకిస్తాన్‌లో నివసిస్తోన్న ముస్లిమేతరులకు టాయ్‌లెట్లను కడిగే ఉద్యోగాలను కల్పించడానికి అక్కడి ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగించిందని మోడీ అన్నారు. పారిశుద్ధ్య విభాగంలో ఉద్యోగాలను భర్తీ చేయడానికి ముస్లిమేతరులు దరఖాస్తు చేసుకోవాలంటూ కొద్ది రోజుల కిందట పాకిస్తాన్ ఆర్మీ ఓ ప్రకటన జారీ చేసిందని చెప్పారు. పాకిస్తాన్‌లో నివసించే ముస్లిమేతరులు ఎలాంటి దుర్భర పరిస్థితుల్లో ఉన్నారనడానికి దీన్ని నిదర్శనంగా చెప్పుకోవచ్చని అన్నారు.

జమ్మూ కాశ్మీర్‌లో కొన్ని రాజకీయ కుటుంబాల వల్లే..

జమ్మూ కాశ్మీర్‌లో కొన్ని రాజకీయ కుటుంబాల వల్లే అక్కడ హింస అనేది సజీవంగా ఉంటూ వచ్చిందని, స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచీ ఇదే తరహా వాతావరణం అక్కడ నెలకొని ఉందని నరేంద్ర మోడీ అన్నారు. దీని ఫలితంగానే అక్కడ ఉగ్రవాద ప్రభావం తీవ్రంగా ఉంటూ వచ్చినందని అన్నారు. దశాబ్దాలుగా జమ్మూ కాశ్మీర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. యుద్ధాల్లో ఓడిపోయినప్పటికీ..

ఇప్పటిదాకా భారత్‌తో జరిగిన మూడు యుద్ధాల్లో పాకిస్తాన్ ఘోరంగా ఓడిపోయిందని నరేంద్ర మోడీ అన్నారు. అయినప్పటికీ.. పాకిస్తాన్ తన బుద్ధిని మార్చుకోలేదని మండిపడ్డారు. పరోక్షంగా యుద్ధాన్ని కొనసాగిస్తోందని ఆరోపించారు. పాకిస్తాన్ తోక ఝాడించిన ప్రతీసారి.. మనదేశ సైన్యాధికారులు తిప్పి కొట్టడానికి ప్రయత్నించారని, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు వారిని నిలువరించారని విమర్శించారు. ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్‌లో శాంతియుత పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు.

అన్నదాతల ఖాతాల్లోకి రూ.12 వేల కోట్లు

దేశంలోని ఆరుకోట్ల మంది అన్నదాతల ఖాతాల్లోకి రూ.12 వేల కోట్ల మేర నేరుగా జమచేసి ప్రభుత్వం సరికొత్త రికార్డు నమోదు చేసినట్టు ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గుజరాత్‌లో మంగళవారం జరిగిన గ్లోబల్ పొటాటో కాన్క్లేవ్ సందర్భంగా ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. రైతుల కష్టం, ప్రభుత్వ విధానాల కారణంగా అత్యధిక ఆహార ఉత్పత్తులు తయారు చేస్తున్న ప్రపంచ దేశాల్లో భారత్ మూడో స్థానానికి చేరిందని ప్రధాని పేర్కొన్నారు.

2022 నాటికల్లా రైతుల ఆదాయాన్ని రెండింతలు చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. రైతులు, ప్రభుత్వం ఉమ్మడి కృషి కారణంగా అత్యధిక ఆహార ధాన్యాలు, ఇతర ఆహార ఉత్పత్తులను తయారు చేస్తున్న ప్రపంచ దేశాల్లో భారత్ మూడో స్థానంలో నిలిచింది... అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ నెల మొదట్లో ఆరు కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.12 వేల కోట్ల మేర జమచేయడం సరికొత్త రికార్డు... అని ఆయన పేర్కొన్నారు.

## 'స్పందన'పై సమీక్ష

లేదనే విషయాన్ని గుర్తిస్తే ఉపేక్షించబోనని హెచ్చరించారు. స్పందన కార్యక్రమంపై మంగళవారం సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు, సీఎస్ నీలం సాహ్ని, డీజీపీ గౌతం సవాంగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ... ఫిబ్రవరి 1 నుంచి ఫించన్ల డోర్ డెలివరీ ఉంటుంది. అదే విధంగా ఫిబ్రవరి 15 నుంచి 21 వరకు కొత్త పెన్షన్, బియ్యం కార్డులు పంపిణీ చేయాలి. ఇందుకోసం గ్రామ సచివాలయాల్లో దరఖాస్తులు తీసుకునేలా ఏర్పాట్లు చేయాలి. ఉగాది నాటికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేయాలి. కాబట్టి ఇళ్ల పట్టాల లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలి. మార్చి 1 కల్లా ఇళ్ల స్థలాల కోసం భూములు సేకరించాలి. మార్చి15 కల్లా లాటరీలు పూర్తి చేయాలిఅని ఆదేశించారు.

**11 లక్షల మందికి విద్యా వసతి దీవెన**

ఫిబ్రవరి 28న విద్యావసతి దీవెన ప్రారంభం అవుతుంది. దాదాపు 11 లక్షల మందికి విద్యావసతి దీవెన అందజేయనున్నాం. ఇక ఫిబ్రవరి 28న 3300 రైతు భరోసా కేంద్రాలు ప్రారంభించాలి. రైతు భరోసా లబ్ధిదారుల జాబితాను శాశ్వతంగా గ్రామ సచివాలయాల్లో ఉంచాలి. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా 541 సేవలు అందిస్తున్నాం. 336 సేవలు 72 గంటల్లో పూర్తిచేయాలి అని సీఎం జగన్ పేర్కొన్నారు.

**ఆ డేటాతో చెక్ చేసుకోండి..**

25 లక్షల మందికి మహిళల పేర్లమీద 10 రూపాయల స్టాంపు పేపర్లమీద ఇళ్లపట్టాలు. ప్రజాసాధికార సర్వేకూ.. ఇళ్లపట్టాల మంజూరుకు లింకు పెట్టకూడదు. ఎవరికైనా ఇళ్లు ఇచ్చి ఉంటే.. 2006 నుంచి ప్రభుత్వం వద్ద డేటా ఉంది. కేవలం ఆ డేటాతో మాత్రమే చెక్ చేసుకోవాలి. నేను గ్రామాల్లో పర్యటించేటప్పుడు.. మీ ఊరిలో ఇంటి స్థలం లేనివాళ్లు ఎవరైనా ఉన్నారా? అని అడిగితే.. ఎవరు లేదని చెయ్యెత్తకూడదు. అలా జరిగితేనే కార్యక్రమం సవ్యంగా జరిగినట్లు. ఎవరి వల్ల కూడా అన్యాయం జరిగిందన్న మాట రాకూడదు. ఇళ్ల పట్టాలు ఇవ్వదలచుకున్న స్థలాలను ఖరారు చేసేముందు లబ్ధిదారుల్లో మెజార్టీ ప్రజలు దీనికి అంగీకారం తెలపాలి. మొక్కుబడిగా ఇచ్చామంటే.. ఇచ్చినట్టుగా ఉంటే.. ఎవ్వరూ కూడా ఆ స్థలాల్లో ఉండటానికి ఇష్టపడరు. మనం ఇచ్చే ఇళ్లస్థలం వారి ముఖంలో సంతోషాన్ని నింపాలి. మన ఉద్దేశం నెరవేరాలి. ఆ స్థలాలు నివాసయోగ్యంగా ఉండాలి. ప్లాటింగ్ చేసేటప్పుడు.... ఈ అంశాలను కచ్చితంగా కలెక్టర్లు పరిశీలించాలి. ఊరికి చాలా దూరంలోనూ, నివాసానికి ఉపయోగంలేని ప్రాంతాల్లో ఇవ్వడం వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదు. ఫిబ్రవరి 15 కల్లా జాబితా సిద్ధం కావాలి. అభ్యంతరకర ప్రాంతాల్లో నివాసముంటున్నవారిపట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించండి. వారికి ప్లాట్లను ఎక్కడ కేటాయిస్తున్న విషయాన్ని వారందరికీ చూపించాలి. వచ్చే ఏడాది నుంచి మనం చేపట్టబోయే నిర్మాణాల్లో మొదటి విడత ఇళ్ల నిర్మాణంలో వీరికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఆ ఇళ్ల నిర్మాణం పూరె%న తర్వాత మాత్రమే.. అభ్యంతరకర ప్రాంతాల్లో ఉన్నవారిని తరలించాలి. పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నాం. మనకు ఓటు వేయకపోయినా ఫర్వాలేదు.. వారికి మంచి జరగాలి.

***వైఎస్సార్ కంటి వెలుగు***

ఫిబ్రవరి 1 నుంచి వైఎస్సార్ కంటి వెలుగు మూడో విడత చేపడుతున్నాం. అవ్వాతాతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. గ్రామ స్థాయిలో స్క్రీనింగ్ చేయాలి. దాదాపు 1.25 కోట్ల మందికి స్క్రీనింగ్ చేయాలని నిర్ణయం.

జులై 31 దాకా మూడో విడత కార్యక్రమం. ఫిబ్రవరి 15 నుంచి ఆరోగ్యకార్డులు జారీ. ఇప్పటివరకూ 66,15,467 మంది పిల్లలకు కంటి పరీక్షలు. లక్షన్నర మందికి కంటి అద్దాలు పంపిణీ కొనసాగుతోంది. 46వేల మందికి శస్త్రచికిత్సలు కూడా చేశారు. ఫిబ్రవరిలో 4,906 కొత్త సబ్‌సెంటర్ల నిర్మాణానికి పనులు ప్రారంభం.

***మధ్యాహ్న భోజనం***

మధ్యాహ్న భోజనం నాణ్యత ఎట్టి పరిస్థితుల్లోనూ తగ్గకూడదు. కలెక్టర్లు స్కూళ్లకు వెళ్లి పరిశీలన చేయాలి. సెర్ప్‌లో ఆర్డీఓ స్థాయి అధికారి మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించాలి. భోజనం క్వాలిటీని నిరంతరం పర్యవేక్షించడానికి మొబైల్ యాప్. స్కూళ్లలో బాత్‌రూమ్స్ నిర్వహణపైన కూడా దృష్టిపెట్టాలి. అంగన్‌వాడీలు, స్కూళ్లలో పరిస్థితులపై దృష్టి సారించాలి అని సీఎం జగన్ ఆదేశించారు.

***ఇసుక డోర్ డెలివరీ***

సమీక్ష సందర్భంగా... జనవరి 10 నుంచి ఉభయ గోదావరి, కడప జిల్లాల్లో ఇసుక డోర్ డెలివరీ ప్రారంభమైంది. ఇప్పటివరకు 1,12,082 టన్నులు డోర్ డెలివరీ. 48-72 గంటల్లో ఇసుక డోర్ డెలివరీ. జనవరి 30న అనంతపూర్, నెల్లూరు, ప్రకాశం జిల్లాలో ఇసుక డోర్ డెలివరీ.. ఫిబ్రవరి 7 నుంచి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంలో డోర్ డెలివరీ... ఫిబ్రవరి 14 నుంచి గుంటూరు, చిత్తూరు, కర్నూల్లో ఇసుక డోర్ డెలివరీ... ఇసుకను అధిక రేట్లకు అమ్ముకునే అవకాశం గాని, వినియోగదారులకు అధిక రేట్ల బెడద కాని లేదు. 389 చెక్‌పోస్టుల్లో సీసీ కెమెరాలు పెట్టాం. ఫిబ్రవరి 4 నాటికి అన్ని చెక్ పోస్టుల నుంచి ప్రత్యక్షంగా చూసే అవకాశం ఉంటుంది అని అధికారులు స్పష్టం చేశారు. 16.5 లక్షల టన్నుల ఇసుక నిల్వ ఉందని వెల్లడించారు. ఈ క్రమంలో వర్షాకాలం వచ్చే సరికి 60-70 లక్షల టన్నుల నిల్వ ఉంచాలని సీఎం సూచించారు.

## భారత్‌లో తొలి అండర్‌వాటర్ మెట్రో సిద్ధం..

చేపట్టిన ఈ ప్రాజెక్టులో 49 శాతం మేరకు జపాన్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ ఏజెన్సీ నిధులు సమకూర్చింది. న్యూలైన్‌లో రోజుకు 9 లక్షల మంది అంటే నగర జనాభాలో 20 శాతం మంది ప్రయాణిస్తారు. 520 మీటర్ల అండర్‌వాటర్ టన్నెల్‌ను ఈ రైలు కేవలం నిమిషం లోపే దాటుతుందని అధికారులు వెల్లడించారు.

## విశాఖలో కడప బ్యాచ్ కబ్జా!

మాట్లాడుతూ టీడీపీ తీసుకువచ్చిన ప్రాజెక్టులను వైసీపీ ప్రభుత్వం వెళ్లగొట్టిందని ఆరోపించారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడం అంటే ఇదేనా? అని ప్రశ్నించారు. రాజధాని రాష్ట్రానికి మధ్యలో ఉండాలన్నారు. ఎర్రన్నాయుడు కుటుంబం ప్రజల కోసమే పోరాటం చేస్తోందని, హత్యలు, కబ్జాలతో వచ్చే రాజధాని తమకు అవసరంలేదని రామ్మోహన్ నాయుడు అన్నారు.

తాము ఉత్తరాంధ్ర అభివృద్ధిని కోరుకుంటున్నామని రామ్మోహన్ నాయుడు అన్నారు. రాజధాని పేరుతో అభివృద్ధి జరుగుతుందనే మాటలు ప్రజలు నమ్మరన్నారు. మూడు రాజధానుల అంశం, మండలి రద్దును పార్లమెంట్‌లో అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అప్రజాస్వామ్యంగా జగన్ తీసుకునే నిర్ణయాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు. మూడు రాజధానులు, మండలి రద్దుపై బీజేపీ, పవన్ కల్యాణ్ తక్షణం స్పందించాలని రామ్మోహన్ నాయుడు కోరారు.

## లక్కవరం హైస్కూల్లో నేటి నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

చోడవరం: క్రీడా దినోత్సవం సందర్భంగా మండలంలోని లక్కవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో నేటి నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎం.ఈ.వో పి.అచ్చుతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.జె.సుందర్ సింగ్ తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీలలో భాగంగా మొదటి రోజు బుధవారం 6, 7, 8వ తరగతుల బాలబాలికల కబడ్డీ, వాలీబాల్ 30వ తేదీ గురువారం ఖోఖో, యోగా, టెన్నీకోయిట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు క్రీడాదినోత్సవం సమన్వయకర్త, జిల్లా వ్యాయామోపాధ్యాయ సంఘం అధ్యక్షులు యస్ అప్పలనాయుడు తెలిపారు. పాఠశాల విద్యా కమిటీ, సభ్యుల సహకారంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## స్వయంభూ గౌరీశ్వరుని ఆలయంలో నేడు మహా శివరాత్రి కళ్యాణ రాట మహోత్సవం

చోడవరం: పట్టణంలోని స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయంలో నేడు(బుధవారం) ఉదయం 9 గంటలకు మహా శివరాత్రి ఉత్సవం ప్రారంభించుటకు కళ్యాణ రాట మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కన్వీనర్, ఆలయ అర్చకులు కొడమంచిలి చలపతిరావు తెలిపారు. దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి ఎన్.ఎల్.ఎన్.శాస్త్రి, ఉత్సవ ప్రోత్సాహకులు పి.జయదేవ్,ఉత్సవ కమిటీ ఛైర్మన్ గూనూరు సత్యనారాయణ ప్రోత్సాహంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చలపతిరావు తెలిపారు.

# ల్యాండ్ పూలింగ్ జిఓ 72ను నిలుపుదల చేయాలి

విశాఖపట్నం: విశాఖ జిల్లాలో 10 మండలాల్లో పేదలు, బడుగు బలహీనవర్గాల నుంచి చేపట్టబోయే ల్యాండ్ పూలింగ్ జిఓ 72ను నిలుపుదల చేయాలని కోరుతూ... విశాఖ జిల్లా ఆనందపురం, భీమునిపట్నం, పద్మనాభం, సబ్బవరం, పెందుర్తి, పరవాడ, గాజువాక, పెదగంట్యాడ, విశాఖ రూరల్, అనకాపల్లి మండలాల్లోని 64 గ్రామాలలో తరతరాలుగా పేదలు భూములు సాగుచేసుకుంటున్నారు. ఈ భూములను నవరత్నాల పేర సేకరించాలని వియంఆర్‌డిఎ నోటిఫికేషన్ విడుదల చేసింది. అందులో అసైన్‌మెంట్ భూములు 2552.33 ఎకరాలు, అక్రమిత భూములు 2343.98 ఎకరాలు, ఖాళీ స్థలాలు 755.59 ఎకరాలు, భూ బదిలీ నిషేధిత నియంత్రణ భూమి 464.60 మొత్తం 6,116.50 ఎకరాలు సేకరిస్తున్నట్లు నోటిఫికేషన్ జారీచేసింది. ఈ భూముల్లో అసైన్‌మెంట్ పట్టా కల్గిన వారికి 900 చదరపు గజాలు, 10 సంవత్సరాలకు పైగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నవారికి 450 గజాలు, ఐదు నుంచి పదేళ్ల మధ్య ప్రభుత్వ భూముల్లో వున్నవారికి 250 చదరపు గజాలు చొప్పున ల్యాండ్ పూలింగ్ కింద ఇవ్వనున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

ఇళ్ళస్థలాలు ఇచ్చే పేరుతో పేదలు సాగుచేసుకుంటున్న భూముల జోలికి పోవద్దని జి.ఒ.నెం.294 స్పష్టంగా చెప్తున్నా 72 జిఒను తీసుకొచ్చి అందుకు భిన్నంగా ల్యాండ్ పూలింగ్‌కు సిద్ధపడుతున్నారు.

జి.ఒనెం.72లో కూడా 294 జి.ఒ నిబంధనలు ప్రకారం ల్యాండ్ పూలింగ్ చేయాలని పేర్కొన్నప్పటికీ ఆ నిబంధనలకు విరుద్ధంగా భూ సమీకరణ చేయాలని చూడడం అన్యాయం.

ఇళ్ల పట్టాల కోసం ల్యాండ్‌పూలింగ్ పేరుతో పేదల సాగుభూములను తీసుకోవడం అన్యాయం. గత 20 ఏళ్ల నుంచి విశాఖ చుట్టుపక్కల పది మండలాల్లో పేదలు సాగుచేసుకుంటున్న భూములకు అర్బన్ ఎగ్లామిరేషన్ పేరుతో భూములు క్రమబద్దీకరించకుండా ఇప్పుడు ఆక్రమణదారులుగా పేర్కొనడం సరికాదు.

పేదల సాగులోవున్న భూములకు పట్టాలు మంజూరు చేయాలి. జనవరి 29 నుంచి ఫిబ్రవరి 6 వరకు జరగబోయే గ్రామసభలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

పేదలు, బడుగు బలహీనవర్గాల జీవనాధారమైన ఈ భూముల్లో ల్యాండ్ పూలింగ్‌ను వెంటనే నిలుపుదలచేయాలని విజ్ఞప్తిచేస్తున్నాం.

# గోవాడ షుగర్స్ చెరకు యార్డులో బురద

## వాహనాలు కూరుకుపోతుండటంతో రైతుల అవస్థలు



చోడవరం: గోవాడ షుగర్ ఫ్యాక్టరీ చెరకు యార్డు వద్ద పైపులైను లీకై నీరు చేరి బురదమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెరకు లోడుతో వస్తున్న ట్రాక్టర్లు తమ సీరియల్ వచ్చేంత వరకు యార్డులో నిరీక్షిస్తూ ఉంటుంది. గ్రౌండ్ బురదమయంగా ఉండటంతో టైర్లు కూరుకుపోతున్నాయి. దీంతో చెరకు లోడు తరలించేందుకు రైతులు, ట్రాక్టరు డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఫ్యాక్టరీ అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

# మధురవాడలో బడ్డీలు తొలగింపు



మధురవాడ : మహా విశాఖ 4వ వార్డ్ పరిధి చంద్రంపాలెం ఉన్నత పాటశాల సమీపంలోనున్న బడ్డీలను మంగళవారం జోన్ 1 జోనల్ కమిషనర్ బి.రాము ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. అటు వాహన చోదకులు లకు,ఇటు పాదచారులకు మరియు స్కూల్ కి వచ్చే పిల్లలకు ఇబ్బంది కలుగుతుంది అని చాలా పలు పిర్యాదులు అందటం తో తక్షణ చర్యలు చేపట్టి బడ్డీలు తొలగించమని అన్నారు.

ఇదే విధంగా పలు ప్రాంతంలో రహదారులకు అడ్డుగా ఉన్న బడ్డీలు తొలగిస్తామని తెలిపారు గతం లో కూడా ఇదే విధంగా తొలగించమని, రానున్న రోజుల్లో ఇటువంటి వాటికి తోవలేకుండ చర్యలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు.

# యువతరం ఉన్నత వ్యక్తిత్వంతో ఎదగాలి

### గీతం రిజిస్ట్రార్ కె.వి.జి.డి.బాలాజీ



సాగర్‌నగర్ : దేశ భవిష్యత్తు యువత భుజస్కందాలపైనే ఉందని, ఉన్నత వ్యక్తిత్వంతో జీవితాన్ని తీర్చిదిద్దుకుంటూ ఆదర్శంగా ఏదగాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ పిలుపునిచ్చారు. గీతం జాతీయ సేవాసధకం (ఎన్ఎస్ఎస్), నేషనల్ ఇనిస్టిట్యూట్ సొషల్ డిఫెన్స్ భారతప్రభుత్వం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన డ్రగ్ డి-ఎడిక్షన్ సదస్సును రిజిస్ట్రార్ ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. యుక్త వయస్సులో ఉన్న యువత చుట్టూ ఉండే వివిధ ఆకర్షణలకు లోనై జీవితాన్ని నాశనం చేసుకోరాదన్నారు. ఇటీవలి కాలంలో యువతరం మత్తు మందులకు ఆకర్షితులు కావడం తద్వారా విలువైన జీవితాన్ని కోల్పోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు.

విజిలెన్స్ విభాగం డ్రగ్ఇన్‌స్పెక్టర్ డి. సునీత మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం దేశంలో క్రమేపి పెరుగుతోందని యువతను లక్ష్యంగా చేసుకుని వీటిని విక్రయించే వారు వివిధ మార్గాలను అన్వేషిస్తున్నారని పేర్కొన్నారు. సంఘవ్యతిరేక శక్తులకు దూరంగా యువతరం జాగ్రత్తలో ఉండాలన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న మానసిక శాస్త్రవేత్త డాక్టర్ శ్వేత చిలుకూరి, ప్రొఫెసర్ ఎమ్.దీపా మోహన్, గీతం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు వివిధ అంశాలపై ప్రసంగించారు. గీతం జాతీయ సేవా పథకం కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గీతం విద్యార్థులు సమాజసేవా కార్యక్రమాలు, ఎన్‌సిసిల ద్వారా డ్రగ్స్ వినియోగంపై చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పలువురు సీనియర్ అధ్యాపకులు హాజరయ్యారు.

## గీతం రోటరాక్ట్ క్లబ్ ద్వారా విద్యార్థులలో సేవాభావం

### రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ

సాగర్‌నగర్ : గీతం రోటరాక్ట్ క్లబ్ ద్వారా విద్యార్థులు సమాజ సేవాకార్యక్రమాలలో పాలు పంచుకోవడం అభినందనీయమని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ పేర్కొన్నారు. "ఇంజనీయో 7.0" పేరిట గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రోటరాక్ట్‌క్లబ్ నిర్వహిస్తున్న సేవా ఉత్సవాన్ని ఆయన మంగళవారం తేది: 28-1-2020న ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలో, పాఠశాలలో గీతం రోటరాక్ట్ క్లబ్ కార్యక్రమాలు విద్యార్థులకు సమాజం పట్ల గల బాధ్యతను తెలియజేస్తున్నాయన్నారు.

కార్యక్రమంలో జె.న్.టి.యు కాకినాడ ప్రొఫెసర్ మరియు వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ మరళీకృష్ణ హజరై విద్యార్థులు చదువులో ఆనందాన్ని వెతుక్కోవాలని, జీవితంలో ప్రతిక్షణాన్ని అర్ధవంతంగా తీర్చి దిద్దుకోవాలన్నారు. విద్యార్థిగా వికసించినప్పుడే జీవితాంతం దాని ఫలితాన్ని అనుభవించవచ్చునన్నారు. ప్రపంచంలోని మేధావులందరూ పుస్తకాలు చదివి ప్రేరణ పొందినవారేనని, మొబైల్ ఫోన్లతో జీవితాన్ని పాడు చేసుకోవద్దని హితవుపలికారు. రోటరాక్ట్ క్లబ్ రెండువందలకు పైగా దేశాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని గీతం విద్యార్థుల రోటరాక్ట్ క్లబ్‌లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు.

కార్యక్రమంలో విద్యార్థి వ్యవహరాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం రోటరాక్ట్ క్లబ్ గీతం ఫాకల్టీ సలహదారు డాక్టర్ మురళీకృష్ణ, క్లబ్ విద్యార్థి విభాగం అద్యక్షుడు ప్రేమ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.రోటరాక్ట్ క్లబ్ ఉత్సవంలో భాగంగా అనాధబాలలు, మానసిక వికలాంగులైన బాలలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించునున్నట్లు తెలిపారు.

# అందరికీ కంటి వెలుగు

నాతవరం : వైయస్సార్ కంటి వెలుగు పథకంలో గ్రామాల్లోని వారందరికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తారని నాతవరం వైద్యాధికారి ఎస్.ప్రసన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో పిల్లల మాదిరి కంటి తనిఖీలు ఉంటాయన్నారు. నియోజకవర్గంలో నాతవరం మండలాన్ని ఇందుకు మొదటి విడతగా ఎంపిక చేశారన్నారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇది ప్రారంభమవుతుందన్నారు. మొదటి విడతలో రోజుకు 150 ఇళ్లల్లోని వారికి కంటి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. దృష్టి లోపం ఉన్నవారికి రెండో విడతలో పరీక్షలు చేస్తారన్నారు. దృష్టి లోపం ఉన్నవారికి రెండో విడతలో పరీక్షలు చేస్తారన్నారు. మందులు, కంటి అద్దాలు ఇస్తారన్నారు. ఇందుకు ఇంటింటా సర్వేకు వైద్య సిబ్బందితో పాటు సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లకు గ్రామాల వారీగా ప్రత్యేక శిక్షణ ఇస్తారని చెప్పారు.

# దివీస్ యాజమాన్యం విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ



భీమునిపట్నం: ప్లాస్టిక్ నిర్మూలనే ధ్యేయంగా ఇప్పటికే పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న దివీస్ యాజమాన్యం పాఠశాలలో సైతం పలు కార్యక్రమాలు నిర్వహణకు శ్రీకారం చుట్టింది పిల్లల్లో సైతం ప్లాస్టిక్ వాడకం పై అవగాహన తెచ్చారా ప్రోత్సహించేందుకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేసింది భీమిలి మండలం మరియు పట్టణ పరిధిలో ఉన్న 102 ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఎనిమిది వేల నాలుగు వందల మంది విద్యార్థులకు సుమారు 22 లక్షల రూపాయలు దీంతో స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ చేసారు దివిస్ డైరెక్టర్ మధుసూదన్ రావు దివి ఈ కార్యక్రమంలో భాగంగా స్టూడెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పాల్గొని విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ప్రపంచంలో సమాజాన్ని పట్టి పీడిస్తున్న పలు రుగ్మతలపై అవగాహన బాల్యదశ నుండి పెంపొందించుకోవాలి అన్నారు. ప్రతి రోజూ తగినంత నీరు తీసుకుంటే ఆరోగ్యం కాపాడుకోవచ్చని శరీరానికి తగినంత నీరు లేకపోతే డీహైడ్రేషన్ తో పాటు జీర్ణశక్తి సంబంధిత సమస్యలు ఉత్పన్నమవుతాయని అన్నారు భీమిలి మండలం లో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు అమలు చేస్తున్నామని తద్వారా రాష్ట్రంలో భీమునిపట్నం ను విద్యా రంగంలో అత్యున్నత ప్రమాణాలు తో నిలబెట్టేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ అధికారులు డి.సురేష్ కుమార్, ఫణింద్ర తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి గ్రామ దేవత నూకాలమ్మ చదునుపట్టు మరమ్మత్తులు

భీమునిపట్నం : గతంలో కురిసిన భారీ వర్షాలకు స్థానిక గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ చదునుపట్టు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ప్రెకప్పు విరిగి పడి పోవడంతో ఆలయ అర్చకులు దీని మరమ్మత్తు పనులు చేపట్టారు. అమ్మవారి ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ మరమ్మతు పనులు చేపట్టామని చెప్పారు. ఆలయ అర్చకులు సత్యరాజు అన్నారు. దాతలు గాని, ఆలయ అభివృద్ధి కమిటీ వారు గాని, దేవాదాయ శాఖ వారు గాని పండుగలో తప్ప దీని గురుంచి పట్టించుకోరని భీమిలి ప్రజలు వాపోతున్నారు. గతంలో మత్స్యకారులు తెల్లవారుజామున వేటకు వెళ్లే సమయంలో రోడ్డు పై ఆగి అమ్మవారికి దణ్ణం పెట్టుకొని వీలు సమయంలో నైవేద్యం సమర్పించేవారని. అయితే ప్రస్తుతం ఈ చదునుపట్టు ఎదురుగా ఉన్న మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి రేకుల షెడ్డు నిర్మించి నివాసం ఉంటున్నారు. వారికి ప్రభుత్వం ఇళ్ళ మంజూరు చేసినప్పటికీ ఖాళీ చేసే పరిస్థితి లేదు. దీనితో రోడ్డుపై నడిచేవారికి అమ్మవారి చదునుపట్టు దర్శనం కొరవయ్యిందనీ వారు వాపోతున్నారు. విజయనగరం పైడితల్లి అమ్మవారి చదును పట్టు రైల్వే స్టేషన్ ఎదురు రోడ్డులో చాలా చక్కగా ఆర్చి ఏర్పాటు చేసి అభివృద్ధి చేసినట్లు భీమిలి గ్రామ దేవత నూకాలమ్మ చదునుపట్టు ఎదురుగా ముఖద్వారం ఏర్పరచి అభివృద్ధి చేస్తే బాగుంటుందని బీమిలి ప్రాంత ప్రజలు ఈఅభిప్రాయ పడుతున్నారు.

## చంద్రశేఖర్‌కు "డాక్టరేట్" అవార్డు



అనకాపల్లి : పట్టణంలోని ప్రశాంతినికేతన్ ఇంగ్లీషు మీడియం స్కూల్ డైరెక్టర్, కస్టమర్స్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు దొడ్డి చంద్రశేఖర్‌కు గౌరవ డాక్టరేట్ అవార్డు లభించింది. ఈ మేరకు ఇటీవల ఊటీలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో గ్లోబల్ ట్రంప్ వర్చువల్ యూనివర్శిటీ బెంగుళూరు వారి అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా అనకాపల్లికి చెందిన దొడ్డి అప్పారావు కుమారుడు దొడ్డి చంద్రశేఖర్ చేసిన సామాజిక సేవలను గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేసారు. ఈ పురస్కారాన్ని యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ సంజీవ్‌బన్సాల్ చేతుల మీదుగా చంద్రశేఖర్ డాక్టరేట్ అందుకున్నారు. చంద్రశేఖర్ ప్రశాంతినికేతన్ స్కూల్ డైరెక్టర్‌గా, కస్టమర్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షునిగా కరాటే అసోసియేషన్ వైస్ చైర్మన్ వంటి పలు పదవులను అలంకరించారు. చంద్రశేఖర్‌కు డాక్టరేట్ రావడం వల్ల స్కూల్ కరస్పాండెంట్ దొడ్డి శ్రీనివాసరావు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# స్వచ్ఛ సర్వేక్షణ ప్రచారం లో అధికారులకు చేదు అనుభవం




మధురవాడ : మహా విశాఖ అయిదవ వార్డు వాంబే కోలనీలో మంగళవారం స్వచ్ఛ సర్వేక్షణ లో భాగంగా జోనల్ కమీషనర్ ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగ కమీషనర్ స్వచ్ఛ సర్వేక్షణ కు అందరూ సహకరించి తడి, పొడి చెత్తను వేరు చేసి సిబ్బందికి సేకరించాలని కోరారు, ఈకార్యక్రమంలో కమీషనర్ తో పాటు ఎఇ భరణి కుమార్, శ్రీహరి,సిబ్బంది తోపాటు వార్డు వైసిపి అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు ఇదిలావుండగా అధికారులు తీరుపై స్థానికులు అసహనం వ్యక్తం చేసారు, కనీసం సౌకర్యాలు గాని చర్యలు తీసుకోని జివిఎంసి అధికార యంత్రాంగం పై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, స్పందన కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదులను సైతం పట్టించుకోని అధికారులు స్వచ్ఛ సర్వేక్షణకు ప్రాధాన్యం ఇవ్వడంపై మహిళలు అసహనం వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటి కైనా ముందు వారి విధులను సక్రమంగా నిర్వర్తించి అనంతరం ఇటువంటి ప్రచారాలు చెయ్యాలని స్థానికులు కోరారు.

# ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



విశాఖ అర్బన్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఎన్.హెచ్-5 పంజాబ్ హోటల్ జంక్షన్ ఆఫీసులో ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన క్యాలెండర్ ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి నరవ పైడిరాజు ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం యువజన అధ్యక్షులు వెంపటాపు నూకరాజు చేతుల మీదగా ఆవిష్కరణ జరిగింది.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి దేవగుప్త రమేష్, విశాఖ యువజన అధ్యక్షులు కోడూరు గణపతి రావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి గోవాడ సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) టెండరు ప్రకటన నెం.
WAT-TRS-OT-2019-20-PE-CE
పని పేరు & ప్రదేశం: TAO 659 ట్రాక్షన్ మోటార్ సస్పెన్షన్ బేరింగ్స్ యొక్క రిబాబ్బిటింగ్ మరియు ఫైన్ మిషనింగ్ 2 సంవత్సరాల కాలం నిర్వహించుట.
టెండరు విలువ: ₹ 21,54,005/-, బయానా: ₹43,100/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 3,540/-.
(2) టెండరు ప్రకటన నెం.
WAT-TRS-OT-2019-20-Trpt
పని పేరు & ప్రదేశం: ట్రక్కు/ట్రైలర్ ద్వారా రైల్వే మెటీరియల్ రవాణా చేయుట 2 సంవత్సరాల కాలం నిర్వహించుట.
టెండరు విలువ: ₹ 39,48,430/-, బయానా: ₹79,000/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 3,540/-.
పని పూర్తి చేయు కాలం: (రెండు టెండర్లు కొరకు) LOA తేదీ నుండి 24 నెలలు. టెండరు ముగింపు తేదీ & సమయం: (రెండు టెండర్లు కొరకు) 17.02.2020న 1300 గంటలకు
మాన్యువల్ ఆఫర్లు ఈ టెండరుకు అనుమతించబడవు. మరియు ఏవైనా అట్టి మాన్యువల్ ఆఫర్లు అందినచో తిరస్కరించబడతాయి.
పై ఇ-టెండరు యొక్క టెండరు డాక్యుమెంట్లుతోపాటు పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (TRS) విశాఖపట్నం
PR-677/K/19-20

# 30 నుంచి శ్రీ గీతాభవన్‌లో కోటి కుంకుమార్చన పూజలు

విశాఖపట్నం: వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి కమిటీ వారి ఆధ్వర్యంలో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారి మంగళాశాసనములతో ఈ నెల 30వ తేదీ నుండి వచ్చే నెల 9వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటవరకు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు వైదిక సాంప్రదాయ రీతిలో శ్రీ గీతాభవన్‌లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ లలితా పరాభట్టారికా అమ్మవారి సన్నిధిలో సామూహి కంగా కోటి కుంకుమార్చన పూజలు నిర్వహించబడతాయని సంస్థ గౌరవాధ్యక్షులు వై.కృష్ణమూర్తి, అధ్యక్షులు సిహెచ్.విశ్వేశ్వరరావు తెలియజేస్తున్నారు. వైదిక ఆగమ సాంప్రదాయంలో గోపూజ, గణపతి పూజ నిర్వహిస్తారు.

# విజయభాను సంపాదకీయం

## ఆర్థిక వ్యవస్థ ఉద్దీపన

దేశంలో 20 శాతంగా ఉన్న అతి పేద వర్గాలకు నెలకు ఆరు వేల రూపాయలు నేరుగా అందజేయటం ద్వారా వారి కొనుగోలుశక్తిని పెంచాలి. తద్వారా వస్తు కొనుగోలులో డిమాండ్‌ను పెంచటం ద్వారా ఆర్థికవ్యవస్థను ఉద్దీపింపజేయాలి. ఈ విధంగా ఆర్థికవ్యవస్థలో వచ్చిన చలనం కారణంగా ప్రైవేట్ వ్యవస్థల్లో పెట్టుబడులు పెరిగి ఉద్యోగాలు కూడా పెరుగుతాయి. నిరుద్యోగ సమస్య పరిష్కారమవుతుంది. భారత ఆర్థికవ్యవస్థ అనిశ్చితిపై ప్రతి ఒక్కరూ కలత చెందుతున్నారు. గత 45 ఏండ్లలో మునుపెన్నడూ లేనివిధంగా జీడీపీ కనిష్ఠ స్థాయికి పడిపోయింది. గతంలో మోదీ ప్రభుత్వానికి ముఖ్య ఆర్థిక సలహాదారుడిగా పనిచేసిన ఒక ఆర్థికవేత్త చెబుతున్న మాట ఇది. మరోవైపు జీడీపీ గురించి భయపడాల్సిందేమీ లేదని నేతలు చెబుతున్నా ఆర్థిక మందగమన పరిస్థితులు మాత్రం అందరినీ ఆందోళనకు గురిచేస్తున్నాయి. మరో మాటలో చెప్పాలంటే.. మన ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయింది. దీన్ని రక్షించేందుకు, గాడిలో పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు అంతుచిక్కకుండా ఉన్న స్థితి ఉన్నది. అయితే అనేకమంది ఆర్థిక నిపుణులు, ఆర్థిక మంత్రులు, నోబెల్ గ్రహీతలు చెబుతున్నదేమంటే.. ప్రస్తుతం ఉన్న సంక్షోభ పరిస్థితి కుదు టపడాలంటే కొనుగోలుదారుల్లో ఉద్దీపనలతో డిమాండ్‌ను పెంచి ఆర్థిక వ్యవస్థను చైతన్యపర్చటమే పరిష్కారం. ఈ నేపథ్యంలోనే నోబెల్ గ్రహీ త ఎస్తేర్ డఫ్లో టీయూపీ విధానంతో ప్రస్తుత మందగమనం నుంచి బయటపడొచ్చని చెబుతున్నారు. ఆమె చెబుతున్న టీయూపీ విధానం ప్రకారం.. దేశంలోని పేదలందరికీ నేరుగా డబ్బును అందించటం ద్వారా వస్తు కొనుగోళ్లు పెరిగేట్లు చేయాలి. బెంగాల్ ఆర్థికమంత్రి అమిత్ మిత్రా కూడా దేశంలోని పేద వర్గాలందరికీ నేరుగా డబ్బు మార్పిడి ద్వారా వారి కొనుగోలు శక్తిని పెరిగేలా చేయాలి. మరో నోబెల్ గ్రహీత అభిజిత్ బెనర్జీ ప్రకారం.. మందగమనంలో ఉన్న ఆర్థికవ్యవస్థలో కదలిక తెచ్చేందుకు ప్రజలకు ప్రత్యేక ప్యాకేజీల ద్వారా డబ్బు అందించి కొనుగోలు శక్తి పెంచాలి. దేశంలోని దాదాపు అన్ని దినపత్రికలు కూడా తమ సంపాదకీయాల్లో కొనుగోలుశక్తిని పెంచటం ద్వారా ఆర్థికవ్యవస్థను ఉద్దీపింపజేయాలని రాశా యి. గతంలో ఎన్నడు లేనివిధంగా దేశ ఆర్థిక పరిస్థితి గురించి అందరూ ఒకేవిధమైన అభిప్రాయాన్ని కలిగి ఉన్నారు. భారత ఆర్థికవ్యవస్థకు సంబంధించి ఇలాంటి ఆలోచన కొత్తదేమీ కాదు. ఇలాంటి సూచనలు ఈ మధ్యకాలంలో కూడా చాలామంది సూచించారు. ఈ అభిప్రాయం ప్రకారం.. దేశంలో 20 శాతంగా ఉన్న అతి పేద వర్గాలకు నెలకు ఆరు వేల రూపాయలు నేరుగా అందజేయటం ద్వారా వారి కొనుగోలుశక్తిని పెంచాలి. తద్వారా వస్తు కొనుగోలులో డిమాండ్‌ను పెంచటం ద్వారా ఆర్థికవ్యవస్థను ఉద్దీపింపజేయాలి. ఈ విధంగా ఆర్థికవ్యవస్థలో వచ్చిన చలనం కారణంగా ప్రైవేట్ వ్యవస్థల్లో పెట్టుబడులు పెరిగి ఉద్యోగాలు కూడా పెరుగుతాయి. నిరుద్యోగ సమస్య పరిష్కారమవుతుంది. ఇలాంటి ఆలోచనే కాంగ్రెస్ పార్టీ గత 2019 ఎన్నికల సందర్భంలో తన ప్రణాళికలో కూడా పెట్టింది. దాన్ని వారు న్యాయ్' అనే పేరుతో పిలిచారు. కాంగ్రెస్ పార్టీ నిపుణులైన ఆర్థికవేత్తల తో దేశ ఆర్థికవ్యవస్థ తీరు తెన్నుల గురించి అధ్యయనం చేయించింది. ఆర్థికవ్యవస్థ ఎదుర్కొంటున్న సంక్షోభం నుంచి గట్టెక్కటానికి అనుసరించాల్సిన విధానాలను మదింపు చేసింది. ఆ క్రమంలోనే కాంగ్రెస్ న్యాయ్' విధానాన్ని విశ్వసించి దాన్ని అనుసరించాలని భావించింది. అందుకే తన ఎన్నికల మ్యానిఫెస్టోలో న్యాయ విధానాన్ని ప్రకటించి, ప్రచారం చేసింది. కానీ తదనంతర పరిణామాల్లో దానిపై కాంగ్రెస్ పార్టీ అంతగా పట్టించుకున్న పరిస్థితులు కనిపించటం లేదు. బహుశా కాంగ్రెస్ ఆ నినాదంతో ఓటర్లను నమ్మించలేకపోయింది. ఆ న్యాయ్ నినాదం దేశంలోని పేద ప్రజల కు దగ్గరకు చేర్చటంలో విఫలమైందని చెప్పవ చ్చు. కానీ 9 నెలల్లోనే తిరిగి అదే నినాదం ముందుకువస్తున్నది. అం దరూ అదే విధానంతో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టవచ్చని చెప్పటం గమనార్హం. వాస్తవానికి ఇవ్వాళ దేశంలో ప్రజాస్వామికంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వ నేతగా ఓ ముఖ్యమంత్రి రాష్ట్ర నిధులు పెంచుకోవటం కోసం పన్నులు పెంచే అధికారం లేదు. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల నిర్ణయాధికారమంతా కేంద్రం చేతిలోనే ఉన్నది. ప్రతీది జీఎస్టీ కౌన్సిల్ పరిధిలోనే ఉంటుంది. కాబట్టి న్యాయ్ లాంటి ఓ ప్రయోజనకరమైన పథకాన్ని రాష్ట్రం దానికదిగా కొనసాగించే పరిస్థితి లేదు. ఇది ఒకరకంగా చెప్పాలంటే జీఎస్టీ సమాఖ్యస్ఫూర్తికి విఘాతమైనదే. ప్రస్తుత ఆర్థికసంక్షోభ పరిస్థితికి పరిష్కారం కేంద్ర ప్రభుత్వ చేతిలోనే ఉన్నది. అది దేశంలోని పేదలందరికీ నేరుగా డబ్బును అందచేయటమే. దీనితోనే దేశంలోని పేదలందరి కొనుగోలుశక్తి పెరిగి ఆర్థికవ్యవస్థలోని స్తబ్ధత తొలిగి చలనం వస్తుంది.

# చోరి సొత్తు రికవరీ

### పోలీస్ ఇన్ స్పెక్టర్ పి.వి.రమణ వెల్లడి



శ్రీకాకుళం : ఈ నెల 23న బలగ ప్రాంతంలో చోరీ కాబడిన సొత్తును నిందితుల నుండి రికవరీ చేయడం జరిగిందని శ్రీకాకుళం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పోలీస్ ఇన్ స్పెక్టర్ పి.వెంకట రమణ వెల్లడించారు. ఈ మేరకు ఆయన మంగళవారం సాయంత్రం 2వ పట్టణ పోలీస్ స్టేషనులో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బలగ సమీపాన గల బూబమ్మనగర్ లోని శ్రీ శివప్రియ రైస్ మిల్లు నందు జనవరి 23 సాయంత్రం 6.00గం.లకు మిల్లులోని టేబులుపై హ్యాండ్ బ్యాగ్ లో ఉన్న రూ.1,70,000/-ల నగదు, మొబైల్ ఫోన్ మరియు తాళాలు చోరీకాబడినట్లు రెడ్డి రమణమూర్తి (75) పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేసారని చెప్పారు. ఆ ఫిర్యాదు మేరకు గట్టి నిఘాను పెట్టి తనతో పాటు సిబ్బంది సహకారంతో నిందితులను మంగళవారం మధ్యాహ్నం 3.00గం.ల సమయంలో శాంతినగర్ కాలనీలో పట్టుకోవడం జరిగిందని అన్నారు. నిందితుల నుండి రూ.1,28,000/-ల నగదుతో పాటు మొబైల్ ఫోన్ మరియు తాళాలను రికవరీ చేయడం జరిగిందని వివరించారు. నిందితులలో ఒకరైన కొయ్యాన సత్యం ( 31 ) చోరీకాబడిన రైసు మిల్లు యజమాని వద్ద గత ఆరు మాసాలుగా డ్రైవరుగా పనిచేస్తున్నాడని, రెండవ నిందితుడైన బరాటం హరీష్ ( 19 ) కొయ్యాన సత్యంకు సన్నిహితుడని వెల్లడించారు. దుర అలవాట్లు వలన ఇద్దరు సన్నిహితులయ్యారని, చోరీకి మూడు రోజుల ముందుగా పక్కా ప్లాన్ వేసుకొని నిందితులు చోరీచేసినట్లు పేర్కొన్నారు. కొయ్యాన సత్యం బలగలోని కుమ్మరివీధిలో నివశిస్తుంటుండగా, బరాటం హరీష్ రాగోలు వద్దగల గూడేం నివాసి అని, నిందితులకు ఇది ప్రథమ కేసు అని ఆయన వెల్లడించారు. రైస్ మిల్లు యజమాని ప్రతీరోజు సాయంత్రం 6.00గం.లకు సొమ్ము ఉన్న బేగుతో వెళ్తారని తెలుసుకొని ఇద్దరు నిందితులు చోరీచేసినట్లు చెప్పారు. నిందితులపై ఐపిసి 380 నమోదు చేయడం జరిగిందన్నారు. నిందితులను పట్టుకోవడంలో టు టౌన్ సబ్ ఇన్ స్పెక్టర్ యం.ముకుందరావు, హెడ్ కానిస్టేబుల్ బి.సత్యనారాయణ, పోలీస్ కానిస్టేబుల్ యస్.ఉషాకిరణ్, పి.యస్.యస్.ప్రకాశ్, బి.సాయికృష్ణ సహకరించారని ఆయన పాత్రికేయులకు వివరించారు.

# గీతంలో ఫ్లోరెన్స్ నైటింగేల్ 200 జయంతి




సాగర్‌నగర్ : నర్సింగ్ వృత్తిలోని వారికి రోగులు పట్ల సేవా భావం ఉన్నప్పుడే వృత్తిలో ఉన్నత శిఖరాలకు చేరగలరని దీనికి నిలువెత్తు సాక్ష్యం స్వర్గీయ ఫ్లోరెన్స్ నైటింగేల్ అని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పేర్కొన్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) పిలుపు మేరకు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో మంగళవారం తేది: 28-1-2020న నిర్వహించిన ఫ్లోరెన్స్ నైటింగేల్ 200వ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గీతం విశ్వవిద్యాలయం ఆవరణంలో గల గాంధీ మహాత్ముని విగ్రహం వద్దనుంచి నర్సింగ్ విద్యార్థినులు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. మదర్‌థెరిస్సా, ఫ్లోరెన్స్ నైటింగేల్ దీనులు పట్ల, రోగ పీడితుల పట్ల చూపిన ప్రేమ ప్రపంచంలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.

వైద్య రంగానికి నర్సింగ్ సేవలు కీలకం అని ఈ వృత్తి స్వీకరించే వారు సహనంతో, ప్రేమతో సమాజానికి చేరువ కావలన్నారు.

కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.కనకలక్ష్మి, నర్సింగ్ ఫ్యాకల్టీ మరియు నర్సింగ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఎల్ఈపి ముసుగులో ఆంగ్లమాధ్యమ శిక్షణ తగదు

### ఏపి విద్యా పరిరక్షణ కమిటి జిల్లా కన్వీనర్ మధు



అచ్యుతాపురం : అభ్యసనాభివృద్ధి కార్యక్రమం పేరుతో నిర్వహిస్తున్న ఆంగ్లమాధ్యమ శిక్షణ ప్రక్రియను వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటి జిల్లా కన్వీనర్ జి మధు డిమాండ్ చేశారు . మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆంగ్లమాధ్యమ బిల్లును ( 1 నుండి 6 వ తరగతి ) గత వారంలో అసెంబ్లీలో ఆమోదించనప్పటికీ ,జి ఓ 85 పై ప్రజాప్రయోజనం వాజ్యం నడుస్తోందన్నారు . సోమవారం ప్రజాప్రయోజనం వాజ్యంపై వాదనలు జరిగిన నేపద్యంలో రెండోసారి కూడ ఆంగ్లమాధ్యమ అమలుకు సంబందించి ఎటువంటి చర్యలు చేపట్టిన విద్యాశాఖ ఉన్నత అధికారులు బాధ్యలౌతారని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హెచ్చరించిందన్నారు .ఐనప్పటికీ ఈ నెల 22 నుండి జిల్లా స్థాయిలో డీఆర్ పి లకు 8 రోజులు పాటు శిక్షణ కొనసాగుతుందని వెంటనే వాయిదా వేయాలన్నారు .

# కవి సమయం

## 'తాత్విక జ్ఞానం'

నన్ను నేను అనుకున్నానా!
నేనై పుట్టాలని
నరజన్మమై ఎత్తాలని
అదీ! నీ కడుపులో పుట్టాలని
లేదే! లేదే! లేదే!
పోనీ! పోనీ! పోనీ!
నీకు నీవు అనుకున్నావా!
నేనై నీ కడుపులో పుట్టాలని
లేదే! లేదే! లేదే!
పోనీ! పోనీ! పోనీ!
ఈ కల్పన - విధి కల్పన
ఎక్కడ జరిగిందో!
తెల్సుకోవాలని ఉంది - తెలియకున్నది ...॥నన్ను॥
క్రిందటి జన్మమేదో! తెలియదు
చచ్చేకా! వచ్చే జన్మమేదో! తెలియదు
నీదేదో! తెలియదు-
నాదేదో! తెలియదు-
మనిషిగ పుట్టావు-
మనిషిని పుట్టించావు
నన్నెవడ్రా - నిన్ను పుట్టించమన్నాడంటే;
నీ కేవడ్రా పుట్టమన్నాడన్నావు!
నీవ్వు కాకపోతే! ఇంకొక్కడు పుట్టె వాడన్నావు
నీవే గదా! విత్తనం వేసావంటే;
ఆత్మ నాది కాదన్నావు
నిన్ను పంపించేవాడ్ని అడుగన్నావు
ఈ కల్పన - విధి కల్పన
ఎక్కడ జరిగిందో!
తెల్సుకోవాలని ఉంది - తెలియకున్నది... ॥నన్ను॥
నా ప్రయత్నంలో - నా ప్రయాణంలో
నీ వెవరివో! బంధం ఏర్పర్చుకున్నావు
నేను చేసే ప్రతిమలో ఆత్మగ దీపమై వెలిగావు
నీ వెలుగు ఎన్నాళ్లు! నా ప్రతిమలో!
నా ప్రతిమ బూడిదగా!
నీ దీపం చీకటిగా!
ఎవరికి వారిగా విడిపోయెది ఏనాడో!
తాత్విక జ్ఞానం చెప్పావు
ఈ కల్పన - విధి కల్పన
ఎక్కడ జరిగిందో!
తెల్సుకోవాలని ఉంది - తెలియకున్నది... ॥నన్ను॥

...కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం: 7702977293

# పంచాంగం

మాసం : మాఘ; తిథి : చవితి ఉ.8.27; పూర్వాభాద్ర ఉ.10.27; రా.వ.9.05ల 10.52 | బుధవారం 29-01-2020

**మేషం** : వాహనం నడుపుటలో మెలకువ అవసరం.ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు దూరంగా ఉండటం మంచిది. **వృషభం** : ఆత్మీయులకు విలువైన బహుమతులు అందిస్తారు. ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్న ప్రమోషన్ అందుకుంటారు. **మిథునం** : గతంలో విడిపోయిన భార్యాభర్తలు తిరిగీ కలిసే అవకాశం ఉంది. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు లాభదాయకం. **కర్కాటకం** : కార్మికులకు, ప్రైవేటు సంస్థలందు పనిచేసే క్రింది ఉద్యోగస్తులకు తగిన గుర్తింపు లభిస్తుంది. **సింహం** : కుటుంబంలో ఒకరి ధోరణి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించేందుకు అనువైన సమయం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. **కన్య** : ఇతరులను అతిగా విశ్వసించటం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త వహించండి. **తుల** :కొన్ని ముఖ్యమైన విషయాల్లో పట్టువిడుపు ధోరణితో వ్యవహరించటం మంచిది. వైద్యులకు ఒత్తిడి, ఇంజనీరింగ్‌లకు సంతృప్తి, ప్లీడర్లకు చికాకులు తప్పవు. మీ శత్రువులే మీకు మిత్రులై సహాయ, సహకారాలను అందిస్తారు. **వృశ్చికం** : ప్రయాణాలు, ఇతర కార్యక్రమాలు వాయిదా పడతాయి. నిరుద్యోగులు ఉద్యోగాలకై చేయు ప్రయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి. **ధనుస్సు** : స్త్రీలకు అలం కరణలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. ఉద్యోగస్తులు తోటివారి నుండి ఆహ్వానాలు అందుకుంటారు. **మకరం** : ఒక విషయంలో మీ జీవిత భాగ స్వామి సలహా పాటించటంవల్ల కలసి రాగలదు. ఉపాధి పథకాల దిశగా నిరు ద్యోగుల ఆలోచనలు ఉంటాయి. **కుంభం** :ఉద్యోగస్తులు అధికారులతో ఏకీభవించలేరు. ఏజెంట్లకు, బ్రోకర్లకు పురోభివృద్ధి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో ప్రతికూలతలు, చికాకులు ఎదురవుతాయి. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల్లోని వారి శ్రమకు తగిన ప్రతిఫలం కానరాదు. **మీనం** : క్రయ విక్రయాలు సామాన్యం. కొత్త కొత్త వ్యాపార రంగాలపట్ల ఆసక్తి పెరుగు తుంది. ముఖ్యుల గురించి ధనం వెచ్చిస్తారు.

# మత్స్యకారుల విడుదలపట్ల ఆనందం



విశాఖపట్నం : బంగ్లాదేశ్ లో ఉన్న ఎనిమిది మంది మత్స్యకారులను, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సహాయ సహకారాలతో ఆంధ్రప్రదేశ్ మత్స్యకార యువజన సమైక్య, రాష్ట్ర అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ గత నాలుగు నెలలుగా కృషి చేసి జైలులో ఉన్న మత్స్యకారులను రేపు బంగ్లాదేశ్ జైలు నుంచి విడుదల చేయించి స్వదేశానికి తీసుకు వస్తున్నందుకు, బాధిత కుటుంబాలు అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని మత్స్యకార నాయకుడు అల్లిపల్లి ఎల్లాజీ తెలియజేశారు.

మంగళవారం సాయంత్రం బాధిత కుటుంబాలతో కలిసి ఎల్లాజీ పత్రికా సమావేశం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేశారు.

గత అక్టోబరు 2వ తేదీన బంగ్లాదేశ్ నేవీ పోలీసులు, కోస్ట్ గార్డ్ అరెస్టు చేసిన విశాఖపట్నం పిషింగ్ హార్బర్ పిషింగ్ బోటు (అమృత) తో పాటు 8 మంది మత్స్యకారులను విడుదల చేయుట కోసం బంగ్లాదేశ్ వెళ్లి అక్కడ భారత రాయబార కార్యాలయం సహకారంతో జైలులో మత్స్యకారులను కలసి, వారి యోగ, క్షేమాలు తెలుసుకొని, వారికి ఇక పై ఇబ్బంది లేకుండా అన్ని సమకూర్చి, బాగర్ హాట్ (బంగ్లాదేశ్) కోర్టులో మత్స్యకారుల తరపున పిటిషన్ వేసి, తదుపరి కార్యాచరణ, విడుదల వేగవంతం చేయటం కోసం బంగ్లాదేశ్ నుంచి నేరుగా డిల్లీ వెళ్ళి విశాఖ పట్నం పార్లమెంట్ సభ్యుడు ఎం వి వి సత్యనారాయణ తో పాటు వి. విజయసాయి రెడ్డి(పార్లమెంటరీ పక్ష నేత) ని కలసి అదే సమయంలో ఢిల్లీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారిని కలుసుకొని జానకి రామ్ సమస్య వివరించడంతో ముఖ్యమంత్రి స్పందించి విజయసాయి రెడ్డి మోపిదేవి విడుదల కు కృషి చేయాల్సిందిగా ఆదేశించారు. పాకిస్తాన్ జైలు నుంచి విడుదలైన మత్స్యకారులను వాఘా సరిహద్దు నుంచి ప్రభుత్వం అధికారికంగా తీసుకుని వచ్చి ముఖ్యమంత్రి గారు ఏ విధంగా సహాయ సహకారాలు అందించారో అదేవిధంగా బంగ్లా జైల్లో నరకయాతన అనుభవించిన అటువంటి మత్స్యకారులకు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, అదేవిధంగా మరమతు కు గురి అయిన అమృత బోట్ రిపేరు కోసం అర్థికంగా ఆదుకోవాలని ముఖ్యమంత్రి కోరారు.

పాకిస్థాన్ బంగ్లాదేశ్ వంటి మత్స్యకారులు విడుదల కోసం, కుటుంబం వదులుకొని, వ్యాపారాన్ని పక్కనపెట్టి విడుదల కోసం గత రెండు సంవత్సరాలుగా ఢిల్లీలోని కేంద్ర విదేశాంగ శాఖ కార్యాలయం చుట్టూ తిరుగుతూ విదేశాల్లో జైల్లో చుట్టూ తిరుగుతూ విడుదలకు కృషి చేసిన జానకిరామ్ ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

మత్స్యకారులకు ఏ కష్టం వచ్చినా ఉత్తరాంధ్ర ఆదుకోవటానికి యువ నాయకుడు వాసుపల్లి జానకిరామ ఉన్నాడని ఒక భరోసా మత్స్యకారులకు అందరికీ లభించిందని ఈ సందర్భంగా తెలియజేశారు.

బంగ్లాదేశ్ జైలులో మత్స్యకారులను కలుసుకోవటానికి అన్ని విధాలా సహకారం అందించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, విజయసాయి రెడ్డి (పార్లమెంటరీ పక్ష నేత) ముఖ్యంగా ఎం.వి.వి. సత్యనారాయణ, మంత్రి అవంతీ శ్రీనివాస్‌కి మరియు నాయకులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

ఈ సమావేశంలో మత్స్యకార బాధిత కుటుంబాలతో పాటు సురపతి నర్సింగరావు, గుంటు ఆనంద్, బడే ఎల్లాజీ, మేరుగు ఎల్లాజీ తదితర మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి వేదిక



నర్సీపట్నం : విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం పరిష్కార వేదిక ఏర్పాటు చేయడం జరిగిందని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సభ్యులు కె.గోపాలరావు పేర్కొఆన్నారు. మంగళవారం నర్సీపట్నం ఏపిఇపిడిసిఎల్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016 సెప్టెంబర్ నుండి ఇప్పటి వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికకు 1444 కేసులు వచ్చాయన్నారు. అందులో 1437 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు పి.ప్రభాకరరావు, కార్యదర్శి పి.రవికుమార్, బాలాజీ ప్రసాద్ పాండే, నర్సీపట్నం ఎపిఇపిడిసిఎల్ ఇఇ అహ్మద్ ఖాన్, ఎడిఇలు, ఎఇలు, వినియోగదారులు, సిబ్బంది పాల్గొన్నారు.




**IN THE HONOURABLE COURT OF FAMILY JUDGE AT VISAKHAPATNAM**
**F.C.O.P 1020/2019**

**Between:**
**Jagarapu Penta Raju** ...**Petitioner**
**And:**
**Jagarapu Annapurna** ... **Respondent**

**NOTICE**

**To**
**Jagarapu Annapurna W/oJ.Penta Raju, Hindu age about 20 years, D/o.Gundupu Prabhavathi, Residing at D.No. 3-4-14-A, Souranga Kondapaina Ramarajya Nagar, Vizayawada Urban, Kama Koti Nagar Krishna (D), Andhra Pradesh.**

Please take notice that the above named petitioner has instituted the above O.P against you and the matter stands posted for your appearance. You are hereby summoned to appear in the above Court in person or through a pleader duly instructed and the matter stands posted to 2**7-02-2020 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the matter will be heard and determined in your absence basing on the material available in the court.

**M.APPA RAO**
**D.PRASAD**
**Advocates**
**Visakhapatnam.**
**Cell: 9885111921**

**IN THE HONOURABLE COURT OF THE VII ADDL.DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**AS.188/ 2016**

Between
1.Verupanda Sita Maha Laxmi (Died)
2.Verupanda Krishnam Murthy ...Appellants
And
Verupanada Sita Ramaswamy and others ...Respondents

**NOTICE TO RESPONDENT No.10**

To
Verupanda Somasekhar S/o late Ugra Narasimha Murthy, residing in Old Bazar Street, Opposite to Kalki Bhagavan Temple TUNI-533401, East Godavari District, presently residing at C/o V. Sudhakar, Flat no 501, S S Gardens, Sector -2, MVP Colony, Visakhapatnam-530017.

Please take notice that the appellant filed above appeal against the **Decree and Judgment dt.19-07-2016 IN O S 110/1997 of Honourable Prl.Junior Civil Judge, Bheemunipatnam** and the same is posted for your appearance in the above named court on **19-03-2020 at 10-30 A.M.** in person or through a Pleader dully instructed to answer the questions relating to the above proceedings and in default of your appearance on the aforesaid day, the case will be will be determined in your absence.

// BY ORDER OF THE HONOURABLE COURT//

Visakhapatnam
Date:27-01-2020

**M.S.Goutham**
**Smt.Karlapudi Manjula**
**Thota Maheswara Rao**
**Advocates,**
**Visakhapatnam.**
**Cell : 9949387480,9441517059**

# మందుబాబులకు జైలు, జరిమానా

పరవాడ : మండల పరిధిలో వివిధ ప్రాంతాల్లో మద్యంసేవించి పట్టుబడిన 22మందిలో 19మందికి జైలుశిక్ష మిగతా ముగ్గురికి అనకాపల్లి కోర్టు జరిమాన విదించిందనీ ట్రాపిక్ సిఐ బంగారుపాప, ట్రాపిక్ ఎస్ ఐ కె.రామకృష్ణ తెలిపారు. దీనికిసంబంధించి ట్రాపిక్ ఎస్ ఐ రామక ృష్ణ తెలిపిన వివరాలు ప్రకారము మద్యంసేవించి వాహనము నడుపుతూ పట్టుబడిన 22మందిలో 19మందికిజైలుశిక్ష 5గురికి5రోజులు, 9గురికి3రోజులు ,5గురికి రెండురోజులు మెత్తము 19మందికి జైలుశిక్షవిదించిందనీ తెలిపారు. మిగతా ముగ్గురికి వెయ్యేసిరూపాయాలు జరిమానా విధించిందని తెలిపారు.

# సామాన్య భక్తుల దర్శనమే ప్రాధాన్యత

శ్రీకాకుళం : అరసవల్లి సూర్యనారాయణ స్వామి రథ సప్తమి ఉత్సవాల్లో సామాన్య భక్తుల దర్శనానికి అత్యంత ప్రాధానాత్యను ఇస్తున్నామని రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.రమణ అన్నారు. రథ సప్తమి ఫిబ్రవరి 1వ తేదీన నిర్వహించుకుంటున్నప్పటికి జనవరి 31వ తేదీ అర్ధ రాత్రి నుండి రథసప్తమి వేడుకలు ప్రారంభం అవుతాయని చెప్పారు. మాఘ మాసం రెండవ ఆది వారం సైతం మరుచటి రోజున పడటంతో ఆది వారం కూడా భక్తులు పెద్ద ఎత్తున దర్శనానికి వచ్చే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. రథ సప్తమి ఏర్పాట్లపై అరసవల్లి సూర్యానారయణ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం వివిధ శాఖలతో సమన్వయ కమిటి సమావేశం ఆర్.డి.ఓ అధ్యక్షత జరిగింది. సామాన్య భక్తులు ఇబ్బందులు పడకుండా చక్కటి దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆర్.డి.ఓ చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎక్కడా ఎటువంటి లోపం లేకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి భక్తుడు దర్శనాన్ని ప్రశాంతంగా చేసుకుని సంత ృప్తిగా బయటకు వెళ్ళాలని చెప్పారు. ఉచిత క్యూ లైన్లు అరసవల్లి తోటల నుండి ప్రారంభమై ఇంద్ర పుష్కరిణి గుండా గుడిలోకి ప్రవేశిస్తుందని చెప్పారు. ఉచిత దర్శనానికి వచ్చే భక్తులకు కంపార్టుమెంట్లను ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. అరసవల్లి ఆలయ ఆర్చ్ నుండి వంద, ఐదు వందల రూపాయల క్యూ లైన్లు, వి.ఐ.పి, దాతల క్యూ లైన్లు ఉంటాయని చెప్పారు.

# అవగాహన లేని ముఖ్యమంత్రి జగన్

## - మాజీ పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



సబ్బవరం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవగాహన లేని నిర్ణయాలు తీసుకొని మూర?త్వంగా వ్యవహరిస్తున్నారని మాజీ పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆరోపించారు. మండల కేంద్రం లోని సీతారామ కళ్యాణ మండపంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ జగన్ అవగాహన లేని ముఖ్యమంత్రిని అనుభవ రాహిత్యం వలన అనేక తప్పుడు నిర్ణయాలు తీసుకుని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.2004 సంవత్సరం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి శాసనమండలిని పునరుద్ధరించారని, తండ్రి సిద్ధాంతాన్ని కొడుకు తూట్లు పొడుస్తున్నారు అని ఆరోపించారు. విశాఖపట్నం రాజధాని రావడం వలన నష్టమే తప్ప లాభం లేదని, రాజధాని అనేది ఒక చోట ఉండాలి తప్ప మూడు చోట్ల ఉండకూడదని సూచించారు మూడు ప్రాంతాల్లో రాజధాని ఉండకూడదని అన్నారు .శాసన మండలి రద్దు చేయడం మూర?త్వం నిర్ణయం అని అన్నారు తెలుగుదేశం ప్రభుత్వం పెట్టిన పథకాలను పేర్లు మార్చి జగన్ అమలు చేస్తున్నారని ఆరోపించారు, అమ్మ ఒడి పథకం ఒకటే వైఎస్సార్ ప్రభుత్వం పెట్టిందని అన్నారు శాసనమండలి భారతదేశంలో 29 రాష్ట్రాల్లోనూ ఏడు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా రద్దు చేయడం మంచిది కాదని అన్నారు .జగన్ రావడం వల్ల 4 ఐటీ కంపెనీలు వేరే రాష్ట్రాలకు తరలి పోయాయని అని ఆరోపించారు చంద్రబాబు వస్తే ఐటీ రంగం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చందేదని అన్నారు అమ్మ ఒడి పథకం వల్ల ఎస్సీ బీసీ మైనార్టీ లోన్లు ఇవ్వలేదని ఆరోపించారు ,ప్రభుత్వ కార్యాలయాలకు సొంత రంగులు వేయడం వలన రెండు వేల కోట్లు ప్రజాధనం వ ృధా అయిందని అన్నారు వైయస్సార్ ప్రభుత్వం రావడం వల్ల పోలవరం ప్రాజెక్ట్ ఆగిపోయిందని, గతంలో జడ్పిటిసి, ఎంపిటిసి గ్రాంట్ బిల్లులు ఇవ్వలేదని ఆరోపించారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు భరణికాన సాయినాధ రావు (బాబురావు), మాజీ ఎంపీపీ గండి దేముడు బాబు, కె.గడ్డిప్పా, కోరాడ శ్రీనివాసరావు, గండి దేముడు ,పల్ల తాతారావు ,పల్ల సన్యాసిరావు, కోన సోమేశ్వరరావు, బర్ల రమణ, చింతల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభం

## - శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



సబ్బవరం : మండల కేంద్రంలోని స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న సీతారామ కళ్యాణ మండపంలో విశాఖపట్నం గీతం హాస్పిటల్ సౌజన్యంతో టిడిపి సీనియర్ నాయకుడు, సందీప్ రెడీ మేడ్ గార్మెంట్స్ అధినేత పల్లా తాతారావు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మాజీ పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో అభినంద నీయమన్నారు ఈ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో సుమారు వెయ్యి మందికి ఉచితంగా చెక్అప్ చేసి మందులు పంపిణీ చేశారు, 60 మందికి బీపీ, షుగర్ , ఈసీజీ టెస్టులు చేసి రిపోర్టులు ఇచ్చారు , సుమారు 150 మంది కి మెరుగైన చికిత్స అవసరం కాగా విశాఖపట్నం గీతం హాస్పిటల్ కి బస్సుపై ఉచితంగా తీసుకెళ్లి శాస్త్ర చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భరణికాన సాయినాదరావు, గండి దేముడు బాబు, కోరాడ శ్రీనివాసరావు, గండి దేముడు,పల్లా తాతారావు,పల్లా సన్యాసిరావు, బార్ల రమణ, చింతల శ్రీనివాస రావు, కోన సోమేశ్వరరావు, పల్లా సత్యనారాయణ గీతం హాస్పిటల్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాశ్యప్ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో

# మెగా వైద్య మరియు రక్తదాన శిబిరానికి విశేష స్పందన




విశాఖపట్నం : సామాజిక సేవలో భాగంగా స్థానిక శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాల పర్యవేక్షణలో ఎన్.ఎస్.ఎస్. ప్రొగ్రాం అధికారి డా ఎస్. శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో మెడికల్ క్యాంప్ మరియు రక్తధాన శిబిరం నిర్వహించారు. మంగళవారం పైనాపిల్ కోలనీ 1వవార్డు చిన్నగదిలి ప్రాంతంలో ఎన్.ఎస్.ఎస్. స్పెషల్ క్యాంప్ సందర్బంగా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించమని కాలేజ్ ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు, ఎకాడమిక్ కో ఆర్డినేటర్ కె. వెంకటేష్ ఎన్.ఎస్.ఎస్. పి.ఒ. డా ఎస్. శ్రీనివాసరావు, రొట్రాక్ట్ క్లబ్ భంద్ర, ప్రెసిడెంట్ అనిల్ కుమార్, సెక్రెట్రి గిరిష్, విశాఖ సెటిలైట్ సిటీ డా.భానుచంద్రరావు (కె.జి.హెచ్.) మరియు రొట్రాక్ట్ టీం, బ్లెడ్ బ్యాంక్ సెక్రెట్రి డి.రాంబాబు, పబ్లిక్ రిలెషన్ నగెష్ ఆఫీసర్ మరియు బ్లెడ్ బ్యాంక్ టీం గ్రామ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో సామాజిక సేవలో భాగంగా వారం రోజుల పాటు పైనాపిల్ కోలనీలో నవరత్నలపై అవగాహన, విద్యార్ధులకు కమ్యునికేషన్ స్కిల్స్ పై అవగాహన కల్పిండం, ఉచిత మెగా వైద్య శిబిరం, మెగా రక్తదాన శిబిరం, స్వచ్ఛ బారత్ వంటి కార్య క్రమాలకు నిర్వహించడం జరిగిందని ఎన్.ఎస్.ఎస్. పి.ఒ. డా ఎస్. శ్రీనివాసరావు చెప్పారు. ఈ శిబిరంలో 150 మంది ప్రజలకు ఉచి తంగా పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పైనాపిల్ కోలనీ ప్రెసిడెంట్ కె. సుబ్బరావు, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, వార్డు ప్రెసిడెంట్ కె. సత్యనారాయణ, వెల్పేర్ సెక్రటరి డా.సి.హెచ్. సీతారాం మరియు వార్డు వాలంటీర్లు మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# కోట్ని బాలాజీ పై జరిగిన దాడిని ఖండించిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

## నిందితుల పై చర్యలు తీసుకోకుంటే హై కోర్టు లో ప్రైవేట్ కేసు వేస్తామని వెల్లడి

అనకాపల్లి : ఇటీవల అనకాపల్లిలో ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ ఇంటి ముట్టడిలో వైస్సార్సీపీ నాయకులను అడ్డుకొని, నిందితుల దాడి లో గాయపడిన ఎ్చీూఖీ జిల్లా అధ్యక్షుడు కోట్ని బాలాజీ ని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పరామర్శించారు.బాలాజీ పై జరిగిన దాడి ని ఆయన ఖండించారు.దాడి విషయం తెలుసుకొని రమ్మనగా ఈ రోజు విజయవాడలో చంద్రబాబు నాయుడుని బాలాజీ కలిసి తన పై దాడిచేసిన వీడియోలను,జరిగిన తీరును ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ తో కలిసి వివరించారు. పోలీసుల సమక్షంలోనే బాలాజీ పై దాడి జరగడం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులకు అర్థం పడుతున్నాయని అన్నారు.పోలీసులు కూడా నిందితుల పై కఠిన చర్యలు తీసుకోకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు.

నిందితుల పై చర్యలు తీసుకోకుంటే డీజీపీని కలుస్తామని,అవసరం ఐతే హై కోర్టులో ప్రైవేట్ కేసును వేస్తామని అన్నారు.అధికార పార్టీ నాయకులు బాలాజీ పై దాడి చేయడమే కాకా తిరిగి అతని పై కేసులు పెట్టడం చూస్తే అధికార దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.అంతకు ముందు కోట్ని బాలాజీపార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని కలవగా,ఆయన దాడి ని తీవ్రంగా ఖండించారు. ఒక విద్యార్థి నాయకుడి పైనే దాడి జరిగితే, సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని అన్నారు.



# విజయసాయిరెడ్డిని కలిసిన

## 55వవార్డు అధ్యక్షులు బట్టు



పరవాడ: రాజ్య సభ సభ్యులు విజయసాయిరెడ్డిని మంగళ వారము విశాఖపట్నంకు విచ్చేసిన సందర్భంగా 55వ వార్డు వైసిపి అధ్యక్షులు బట్టు సన్యాసిరావు అయన్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చము అందజేసి,శాలువాతో సన్మానించారు. అనంతరము అయన 55 వార్డులో పలు అభివృద్ధి సమస్యలును అయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో కొరివి గంగరాజు, ఎమ్పి రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ శివ కుమార్, సావాడ అప్పలరెడ్డి, దేవుడు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు టీచర్స్ ఫెడరేన్ ఆధ్వర్యంలో ధర్నా

భీమునిపట్నం : ఉపాధ్యాయుల దీర్ఘకాలికంగా ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ధర్నాను జయప్రదం చేయాలని ఏపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మహాలక్ష్మి నాయుడు, జి.హేమేశ్వరరావు లు కోరారు. తమ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు విశాఖపట్నం జీవిఎంసి కార్యా లయం ఎదురుగా గల గాంధీ విగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు ఈ ఆందోళనను నిర్వహించనున్నామని తెలిపారు. ఇందులో సిపిఎస్ రద్దు చేయాలని బదిలీలు వెంటనే చేపట్టాలని 2018 డీఎస్సీ నియామకాలు చేపట్టాలని 11వ పిఆర్సి ప్రకటించాలని 2017 నుంచి ఉపాధ్యాయుల పి జి ఎల్ ఐ భవిష్య నిధి ఖాతాలు ఆన్లైన్లో ఉంచాలని డిమాండ్ తో ధర్నా చేస్తున్నామని భీమునిపట్నం మండలం లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ధర్నాలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పలు వార్డులలో ప్రజాదర్బార్



విశాఖపట్నం : విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతీ మంగళవారం ఉదయం 8:00 గం॥ల నుండి 9:30గం॥ ల వరకు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబడుతున్న ప్రజాదర్బార్ ప్రోగ్రామ్ 15, 31, 44వార్డ్సలి సంబంధించిన ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆకాంక్షతో ఏదైనా అత్యవసర సమస్య ఎదురైతే తక్షణమే సమస్యల వద్దకు వెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను క్లియర్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డ్స్, కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంనకు 15వార్డ్ ప్రెసిడెంట్ అల్లూరి సత్యనారాయణ రెడ్డి, 31వార్డ్ ప్రెసిడెంట్ నున్న నాగేంద్ర, 44వార్డ్ ప్రెసిడెంట్ ఈరోతి చిన్ని కుమార్, కొల్లి రమేష్, రామానంద్, నాగేశ్వరరావు, జె.కృష్ణ, కోటేశ్వరరావు, వెంకటేశ్వర రావు, రమేష్, రాంబాబు, మహేష్, జాఫరుల్లాహ్, ఎల్లపు శ్రీను, కీర్తి ప్రసాద్, చింతకాయల వాసు, రాంకిషోర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కసిమి గ్రామంలో పొలంబడి



పొలం బడి కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

గొలుగొండ : మండలంలో కశిమిగ్రామంలో మంగళవారం వైయస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భాగంగా రైతులకు క్షేత్రస్థాయిలో మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు రైతులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినుము పంట సాగులో మెలుకవలు పాటించాలన్నారు. మినుము పంటపై సోకే తెగుళ్ళను గుర్తించి సస్యరక్షణ పనులను చేపట్టాలని అన్నారు. సిఫార్సులకు మించి రసాయనిక ఎరువులు వాడవద్దని సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లవరం గ్రామ ఉద్యాన సహాయకుడు హెచ్.మైదీన్, ఇ.శ్రీను, పలువురు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహనా సదస్సు

భీమునిపట్నం : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వికేంద్రీకరణతోనే సాధ్యం అనే అంశం పై వైస్సార్సీపీ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రాంభుక్త.ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కె. వాసుదేవరావు, ప్రొఫెసర్ నాగ పుష్ప వల్లి ల చే విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు ఇందులో విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షుడు కొయ్య. రామక్రిష్ణ యువజన విభాగం అధ్యక్షులు భింగి హరి కిరణ్ రెడ్డి ,చిట్టి బాబు ,ఎష్ర. రాజశేఖర్ ,బాసర డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి. రామక్రిష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురం పట్టణ కాలుష్య నివారణకు జేపీసీ ఏర్పాటు



## తహశీల్దార్ కె.పద్మావతి

పెద్దాపురం : పట్టణ ప్రజలు కొన్ని సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న వివిధ ఫ్యాక్టరీల నుండి వస్తున్న బూడిద, దుర్గంధంల శాశ్వత నివారణకు ఆర్డీవో ఆధ్వ ర్యంలో జేపీసీ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తహశీల్దార్ కె.పద్మావతి వెల్లడించారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో పెద్దాపురం పట్టణ ప్రజలు సోమవారం స్పందన కార్యక్రమంలో ఇచ్చిన అర్జీ ప్రకారం ఆర్డీవో కార్యాలయంలో సంబంధిత అధికారులు,ఫ్యాక్టరీ యాజమాన్య ప్రతినిధులు,భాదితులైన కాలనీ వాసులు, వివిధ పార్టీ నాయకులుతో కలిసి తహశీల్దార్ కె.పద్మావతి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ జి.శేఖర్,కార్యాలయ ఏవో పి.చిన్నారావు,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎఇ రమేష్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రిటైర్డు లెక్చరర్ షేక్ ముస్తాఫా,సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు,సిఐ టియు సభ్యుడు డి.క్రాంతి కుమార్, సోషల్ మీడియా సొసైటీ ఎండి ముక్తార్ అలీ, తదితరులు ఈ సమావేశంలో మాట్లా డుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఫ్యాక్టరీల నుండి వెలువడే బూడిద కాలుష్యం పట్టణ ప్రజలకు శాపంగా మారిందని,ఈ బూడిద ఇంటిపైన, లోపల ఆహార పదార్థాలలోను, కంటిలోను పడి ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని, ఫ్యాక్టరీ సంబంధిత అధికారులు ఈ బూడిద కాలు ష్యాన్ని ,దుర్గంధాన్ని అరికట్టి పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షిం చాలని తెలుపుతూ, ఫ్యాక్టరీల నుండి వెలువడే బూడిద సమావేశంలో చూపించడం జరిగింది. ఈ సంద ర్భంగా తహశీల్దార్ పద్మావతి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎఇ ని ఫ్యాక్టరీలకు సంబంధించిన నియమ నిబంధనలపై సమావేశంలో తెలియజేయమనగా ఎఇ ఈ సమావేశంలో వివరిం చడం జరిగింది. ఈ వివరాలకు సుధా ఆగ్రో, లలిత ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రతినిధులు ఫ్యాక్టరీలలో పొల్యూషన్ కంట్రోల్ కు చేసిన ఏర్పాట్లపై సమాచారం ఇవ్వడం జరిగింది. ఈ సమాచారానికి బాధితులు అభ్యంతరం వ్యక్తం చేయడం జరిగింది. ఈ అభ్యంతరాల పిదప తహశీల్దార్ పద్మావతి జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఈ కమిటీకి ఆర్డీవో ఎస్.మల్లిబాబు చైర్మన్ గా వ్యవహరిస్తారని, పొల్యూషన్ ఈఈ,మున్సిపల్ కమిషనర్ 5 గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే ఈ కమిటీ పట్టణంలోని ఫ్యాక్టరీలను తనిఖీ చేసి నివేదికను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని తెలియజేసారు. ఈ సమావేశంలో పొల్యూషన్ ఎఇ శ్రీమణి, శ్రీ లలిత ఎంటర్ ప్రైజెస్ తరుపున పి.వి.వి.బి కుమార్,శ్రీ పేపర్ ప్రైవేటు లిమిటెడ్ తరుపున ఎం.వి.సత్యనారాయణ,సెవెన్ హిల్స్ పేపర్ లిమిటెడ్ తరుపున వై.శ్రీనివాస్,బ్లూ ఓషన్ బయోటెక్ ప్రైవేటు లిమిటెడ్ తరుపున కె.సూరిబాబు,సుధా ఆగ్రీ తరుపున జిఎమ్ ఎమ్.ఎన్ లక్ష్మణరావు,కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి నేరుగా వయో వృద్ధులకు పెన్షన్లు - కోటాన రాము



సబ్బవరం: ఇంటింటికి నేరుగా వయా వృద్ధులకు పెన్షన్లు విధానం రేపు ఒకటో తేదీ నుండి జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిందని విశాఖ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కోటన రాము పేర్కొన్నారు. మండలంలోని ఆదిరెడ్డి పాలెం గ్రామంలో మంగళవారం గ్రామ సమస్యల కోసం గ్రామ సభ నిర్వహించబడింది ఈ సమావేశానికి ముఖ్య అతిథు లుగా కోటాన రాము పాల్గొన్నారు గ్రామ సభలో అర్హులు అనర్హులు జాబితా ప్రదర్శన మరియు వాటిపై చర్చ జరిగింది ఈ సందర్భంగా కోటాన రాము మాట్లా డుతూ వైసీపీ ప్రభుత్వం నవరత్న పథకాలు ప్రవేశపెట్టిందని అందులో భాగంగానే వృద్ధులకు నేరుగా గ్రామ వాలంటరీ ల ద్వారా పెన్షన్ అందిస్తామని అన్నారు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం తే ఇస్తుంటే ఇది గెట్ అనే టిడిపి వారు లేనిపోని రాద్ధాంతాలు చేస్తున్నారని ఆరోపించారు రాజధానిగా చేస్తే చంద్రబాబు నాయుడు టిడిపి వారు లేనప్పుడు రాద్ధాంతాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు రాజధానులు వలన పరిపాలన వికేంద్రీకరణ జరుగుతుందన్నారు ఆనాడు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీ రామారావు శాసనమండలిని రద్దు చేయలేదా నేడు జగనన్న శాసన మండలి రద్దు కు సిఫార్సు చేస్తే తప్పా అని ప్రశ్నించారు ఈ కార్య క్రమంలో గొంప దేముడు, బైలపూడి దేముడు బాబు ,కోటన కోటయ్య, పల్ల కృష్ణ సింగంపల్లి రామకృష్ణ, దినేష్‌కుమార్, కె.వెంకటేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెదముషిడివాడలో ఘనంగా పైడిమాంబ తీర్థం



పరవాడ : పరవాడ మండలము పెదముషిడి వాడ గ్రామంలో మంగళవారము పైడిమాంబ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో పల్లా అప్పారావు అద్యక్షతన పైడిమాంబ తీర్ధ మహో త్సవం అంగరంఘ వైభవంగా జరిగింది. వేకువ జామునుండి భక్తులు అందరూ అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. దీంట్లో బాగంగా గ్రామస్దాయి క్రికెట్ పోటీలు జరిగాయి. ఈక్రికెట్ పోటీలును పల్లాఅప్పారావు చేతులు మీదగా ప్రారంభము జరిగింది. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలుకు బహుమతు లను అందజేశారు. అనంతరము సాయంత్రము ఏర్పాటుచేసిన పలు సంస్కృతి కార్యక్రమాలు ప్రజలును ఎంతగానో అకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రజలు, భక్తులు, పైడిమాంబ యువజన సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్

## - రెండు కేసులు నమోదు - 10 లీటర్ల నాటు సారాయి స్వాధీనం



పెద్దాపురం : పెద్దాపురం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయి మరియు అక్రమ మద్యం అరికట్టుటకై అసి స్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ (ఎన్ ఫోర్స్ మెంట్) కాకినాడ వారి ఆదేశ ముల మేరకు యూనిట్ రైడ్స్ లో భాగంగా పెద్దాపురం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇనస్పెక్టర్ , సబ్ ఇనస్పెక్టర్ లు స్టేషన్ సిబ్బంది తో కలసి, పెద్దాపురం, జగ్గంపేట, మండల ములలో దాడుల నిర్వహించడ మైనది. ఈ దాడుల్లో పెద్దాపురం మండలం పులిమేరు గ్రామంలో కోట లోవరాజు అను వ్యక్తిని 5 లీటర్ల సారాయితో, జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామంలో సుందర పల్లి నాగమణి అను స్త్రీ ని 5 లీటర్ల సారాయి తో పట్టుకుని అరెస్ట్ చేయడమైనది. అరెస్ట యిన ఇద్దరు ముద్దాయి లను రిమాండ్‌కి పంపించ డమైనది. ఈ దాడుల్లో పెద్దాపురం స్టేషన్ ఎంఆర్‌కె.దాస్, ఎస్ఐలు, కె.తాతారెడ్డి, ఎస్ఎం. సుభాని, మరియు తదితర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కూచిపూడి నృత్యంలో రాణిస్తున్న 'అలమండ ప్రసాద్'



## గిన్నీస్‌తో పాటు పలు అవార్డులు, రికార్డులు సొంతం







యానాం : కూచిపూడి నృత్యంలో రాణిస్తున్న 'అలమండ ప్రసాద్' గిన్నీసుతోపాటు పలు అవార్డులు, రికార్డులు సొంతం.... అంతర్జాతీయ రికార్డుల సంస్థలకు కోఆర్డినేటర్ గా రాణిస్తున్న వైనం పట్టుదల, కృషి పెట్టుబడిగా పెట్టి పరిశ్రమిస్తే ఏ రంగంలోనైనా ఆవలీలగా రాణించవచ్చునని ప్రముఖ నాట్యకళాకారుడు, అలమండ ప్రసాద్ నిరూపిస్తున్నారు. వృత్తిపరంగా ఎన్ని బాధ్యతలు నిర్వహిస్తున్నా, బారతదేశ సాంప్రాదాయ నృత్యాలైన 'భరతనాట్యం', 'కూచిపూడి నృత్యాల్లో తనదైన శైలిలో రాణిస్తూ దేశవ్యాప్తంగా, పలు దేశాల్లో అనేక ప్రదర్శనలు ఇవ్వడమే కాకుండా, 'గిన్నిస్ బుక్ ఆప్ రికార్డ్సు' లోనూ, 'వండర్‌లుక్ ఆఫ్ రికార్డ్సు'లోనూ, 'తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్సు'లో చోటు సంపాదించి వాటిని సొంతం చేసుకున్నారు. తూర్పు గోదావరి జిల్లా సామర్లకోట పట్టణానికి చెందిన అలమండ ప్రసాద్ అలమండ తాతారావు, మంగతాయారమ్మలకు నాల్గవ సంతానం రెండో కుమారుడుగా జన్మించారు. భార్య దుర్గా భవాని, ముగ్గురు పిల్లలు, ఇద్దరు అక్కలు, ఒక చెల్లితోపాటు, ఒక అన్న, ఒక తమ్ముడు ఈయనకున్నారు. సాగరసంగంలో కమల్ నృత్యం ప్రేరణ:

ప్రసాద్ 7వ తరగతి చదువుచుండగా వచ్చిన 'సాగరసంగమం' చిత్రంలో ప్రముఖ నటుడు కమలహాసన్' చేసిన నృత్య ప్రదర్శనలకు ఆకర్షితులైనారు. అప్పటినుండి తనకు సంప్రదాయ నృత్యంపై ఆసక్తి పెరిగిందని కళాకారుడు ప్రసాద్ చెప్పారు. ఆయనకున్న పట్టుదలకు తల్లి మంగతాయారమ్మ పూర్తిగా సహకరించి ప్రోత్సాహం తోడవ్వడంతో ప్రసాద్ నృత్య శిక్షణకు 7వ తరగతిలో అరంగ్రేటం చేశారు. నృత్య గురువులు: నృత్యంపై వున్న కలను నిజం చేసుకోనుటకు ప్రసాద్ కాకినాడకు చెందిన దేవి నృత్యనికేతన్ నిర్వాహకులు శ్రీ సత్యనారాయణ వద్ద శిక్షణకు చేరారు. అక్కడినుండి భరతనాట్యం, కూచిపూడిల్లో కొంత ప్రావీణ్యం పొందారు. పూర్వపు గురువు సత్యనారాయణ కాగా ప్రస్తుతం కాకినాడకు చెందిన 'నృత్యాంజలి కళానిలయం' నిర్వాహకులు హరిలోకేష్ శర్మ, కృష్ణవేణి దంపతుల వద్ద ఇప్పటికీ తర్ఫీదు పొందుతున్నారు. నేటికి జోరుగా నృత్య ప్రదర్శనలు దేశంలోని పలుప్రాంతాలతో పాటు, పలు దేశాల్లో కూడా ఇస్తున్నారు.

**ఇచ్చిన నృత్య ప్రదర్శనలు:**

1988వ సంవత్సరంలో సామర్లకోట పట్టణంలోని మున్సిపల్ ఆడిటోరియం ప్రారంభ కార్యక్రమంలో తొలి నృత్య ప్రదర్శన ఇచ్చిన ప్రసాద్ తదుపరి అంచెలంచెలుగా ఎదిగి సింగపూర్ లోనూ,వియత్నాంలోనూ, మలేషియా దేశంలోనూ, రాష్ట్రంతోపాటు, దేశ వ్యాప్తంగా, ఉత్తర్ ప్రదేశ్ లోనూ, వారణాసిలోనూ ,చెన్నైలో, విజయవాడ, హైదరాబాద్ లోని గచ్చిబౌలీలో జరిగిన అంతర్జాతీయ స్థాయి కూచిపూడి నృత్య ప్రదర్శనలో ఇవ్వడమే కాకుండా పంచారామ క్షేత్రాలు సామర్లకోట, ద్రాక్షారామా, పాదగయ క్షేత్రం పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ప్రదర్శనలు ఇచ్చారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ తిరుమల తిరుపతి పుణ్యం కేత్రంలో స్వామివారి బ్రహ్మోత్సవాలకు, పద్మావతి అమ్మవారి బ్రహోత్సవాల్లోనూ, అలాగే తిరుమల వెంకటేశ్వరుని సన్నిధి నాదనీరాజనంలోనూ తన నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. అలాగే గోదావరి పుష్కరాల్లోనూ నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ప్రస్తుతం 47 ఏళ్ల ప్రాయంలో అవలీలగా నృత్యంలో ఆయన ప్రదర్శనలు ఇవ్వ డంతో పలువురి మన్ననలు అందు కొంటున్నారు.

**పొందిన రికార్డులు** : రాజమండ్రికి చెందిన శ్రీ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వారిచే ఆంధ్రశ్రీ' పురస్కారం. బెస్టు సిటిజన్ ఆప్ ఆంధ్ర ప్రదేశ్ ఆవార్డును విశాఖపట్నం, రాజమండ్రి ఫిలంథ్రోపిక్ సొసైటీ వారిచే సర్ అర్థర్ కాటన్ జీవిత సాఫల్య పురస్కారం, మదర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థచే సినీ నటుడు సుమన్ చేతులమీదుగా ఆంధ్ర కళా సామ్రాట్ ఆవార్డును, తిరుపతికి చెందిన రంగస్థలి మాస పత్రిక వారిచే ఎన్టీఆర్ స్మారక పురస్కారం, వియత్నాం పైడా ఇంటర్నేషనల్ వారిచే ఎన్సీ ఆవార్డు, మలేషియా తెలుగు అసోసియేషన్ వారిచే హేవళంబి ఉగాది పురస్కారం, అలాగే మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య చేతుల మీదుగా హైదరాబాద్ లో బింగి మల్లీశ్వరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2017 ఎన్సీ అవార్డు, విశాఖపట్నంకు చెందిన (అర్పిత) సంస్థచే బెస్ట్ సిటీజన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అవార్డును, తెలంగాణాకు చెందిన అవార్డ్సు టీచర్స్ అసోసియేషన్ (ఆటా) పురస్కారం, కర్ణాటకు చెందిన నేషనల్ క్లాసికల్ డ్యాన్స్ అకాడమీ వారిచే శ్రీ గురు సద్భావనా అవార్డు, అలాగే ప్రైడ్ ఇండియా ఎన్సీ అడార్డులను విశాఖ ఎం.పి. కంభంపాటి హరిబాబు చేతులమీదుగా అందుకున్నారు. మహారాష్ట్రలోగల షిర్డీ సాయినాధుని సన్నిధితోపాటు, ఉత్తర ప్రదేశ్ లో గల కాశీ విశ్వేశ్వరుని పుణ్యక్షేత్రం, తిరుమలలో వెంకటేశ్వరుని సన్నిధిలోనూ, చెన్నైలో గల తిరువీరక్కాడు అమ్మవారి సన్నిధిలోనూ, హైదరాబాదు, కాకినాడలలోనే కాకుండా జిల్లాలో పలుచోట్ల చేసిన ప్రదర్శనలలో అలమండకు గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్సు, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సు తో పాటు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డులను కైవసం చేసుకున్నారు. అంతటితో ఆగక వండర్ బుక్ రికార్డ్సు సౌత్ ఇండియా కో ఆర్డినేటర్ బింగి నరేంద్ర గౌడ్ ప్రసాద్ నృత్యకళను గుర్తించి తూర్పు గోదావరి జిల్లాకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సు కో ఆర్డినేటర్‌గా నియమించి, అభినందించారు. కో ఆర్డినేటర్‌గా ప్రసాద్ ఇప్పటి వరకూ కోస్తాంధ్రా, విశాఖ, ఉభయ గోదావరి, జిల్లాల్లో అనేక మందికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సు అవార్డులిస్తూ ముందుకు సాగుతున్నారు. ఒకవైపు రికార్డులు, అవార్డులు తీసుకుంటూ మరోకవైపు రికార్డులు జారీ చేస్తూ తనదైన శైలిలో భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో మరింత ప్రావీణ్యం సంపాదించి, ఆశయాన్ని అందిపుచ్చుకొనుటకు ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు.

**సందేశం** : భారతదేశంలో అంతరించిపోతున్న సాంప్రదాయ కళలను పరిరక్షించాలని, అందుకు విద్యార్థులు చిన్నతనం నుండే చదువుతోపాటు సాంప్రదాయ నృత్యకళల్లో శిక్షణ పొంది వాటిని కాపాడాలని కోరుతున్నారు. నృత్య శిక్షణలతో శారీరక, మానసిక ఆరోగ్యం కలగడంతోపాటు, జీవితంలో సంతృప్తి కలిగి అనేకమందికి ఆదర్శవంతంగా ఉండేలా కళాకారులు ముందుకుసాగాలని సందేశాన్నిస్తున్నారు.

అలాగే తాను ఈ రంగంలో రాణించుటకు సహకరిస్తున్న గురువులు హరిలోకేష్ శర్మ, కృష్ణవేణి దంపతులకు, బింగి నరేంద్ర గౌడ్ లకు, తల్లికి, కుటుబ సభ్యులకు ఋణపడి ఉంటానని చెప్పారు.





# మండలి రద్దుపై ఎమ్మెల్యే గంటా ఆసక్తికర వ్యాఖ్యలు

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ శాసన మండలిని రద్దు చేస్తూ సీఎం జగన్ మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ రద్దు నిర్ణయానికి కేబినెట్, శాసన సభ ఆమోదం లభించింది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి ఆమోదించాల్సి ఉంది. రద్దు వ్యవహారంపై ఇప్పటికే టీడీపీ నేతలు.. జగన్ సర్కార్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తాజాగా ఈ వ్యవహారంపై మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**వైసీపీ అంచనా వేయలేకపోయింది!**

కొద్దికాలం ఆగి ఉంటే వైసీపీకే మెజారిటీ వచ్చేది. ఈ నిర్ణయంతో వైసీపీకే నష్టం వాటిల్లనుంది. మండలి చైర్మన్‌పై టీడీపీ ఒత్తిడి తీసుకురాలేదు. కౌన్సిల్‌లో టీడీపీకి మెజారిటీ ఉంది. అధికార పార్టీ దీన్ని అంచనా వేయలేకపోయింది. సెలెక్ట్ కమిటీ వ్యవహారం ఎప్పుడు తేలుతుందో తెలియదు. రాజధాని తరలింపు అంత త్వరగా అయ్యే పని కాదు.. కోర్టులు కూడా హెచ్చరిస్తున్నాయి. విశాఖ పాలనా రాజధానిగా ఈ ప్రాంతవాసులుగా మేము స్వాగతిస్తున్నాం. అయితే పార్టీ నిర్ణయం పార్టీదే. ఈ విషయాన్ని ఎప్పుడో మా పార్టీ అధినేతకు చెప్పాం అని గంటా చెప్పుకొచ్చారు.

**ఎప్పుడు అమల్లోకి వస్తుందో తెలియదు!**

శాసన మండలి రద్దు సహేతుకంగా లేదని కేవలం బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించారని, కోపంతో చేస్తున్నారే తప్ప మరేం లేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎంతో ఆలోచన చేసి మండలిని తెచ్చారన్న విషయాన్ని గుర్తు చేశారు. అయితే వైఎస్ జగన్ దాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవడం సబబు కాదన్నారు. మండలి రద్దు వెంటనే అమల్లోకి వచ్చే పరిస్థితి లేదని.. ఎప్పటికి అమల్లోకి వస్తుందో కూడా తెలియదన్నారు. ఇప్పటికే కేంద్రం వద్ద అనేక రాష్ట్రాలు కౌన్సిల్ వద్దని, కావాలనే ప్రతిపాదనను పెట్టాయన్న విషయాన్ని గంటా గుర్తు చేశారు. అవన్నీ కూడా ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. అవన్నీ పెండింగ్‌లో ఉండగా.. మన రాష్ట్రం ప్రతిపాదన ఒక్కటే



రద్దు చేస్తారని మాత్రం తాను అనుకోవట్లేదన్నారు.

కాగా.. మంగళవారం నాడు విశాఖ టీడీపీ కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గ కార్యకర్తలతో గంటా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. జీవీఎంసీ ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందన్న నేపథ్యంలో కార్యకర్తలతో గంటా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి పై వ్యాఖ్యలు చేశారు.

# వేటూరి సుందర రామమూర్తి జయంతి (జనవరి 29)



ప్రముఖ సినీ గేయ రచయిత వేటూరి సుందర రామమూర్తి జనవరి 29, 1936 న కృష్ణా జిల్లా మోపిదేవి మండలం పెద కళ్లేపల్లి లో జన్మించారు. మద్రాసు లోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల లో ఇంటర్మీడియట్, బెజవాడ లో డిగ్రీ పూర్తిచేశారు. ఆంధ్ర ప్రభ పత్రిక ఉప సంపాదకుడిగా కొంతకాలం పనిచేశారు. వీరు దైతా గోపాలం వద్ద ఆ తరువాత మల్లాది వద్ద శిష్యరికం చేశారు. తొలినాళ్ళలో 1956 నుంచి దాదాపు పదహారేళ్ళ పాటు పాత్రికేయునిగా పనిచేశారు. కె.విశ్వనాథ్ దర్శకత్వంలో వహించిన ఓ సీత కథ చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశారు. వేటూరి అనగానే వెంటనే స్ఫురించేది అడవి రాముడు,శంకరాభరణం ఇంకా సిరి సిరి మువ్వ, సాగర సంగమం, సప్త పది, సీతాకోక చిలుక, ముద్ద మందారం, సితార, అన్వేషణ, స్వాతిముత్యం....ఇలా ఎన్నో సినిమాలు....ఈ సినిమాల లోని అందమైన అద్భుతమైన పాటలు. వేటూరి చాలా రకాల పాటలు రాశారు. సంప్రదాయ కవిత్వం దగ్గర నుండి జానపద గీతాల వరకు అన్నింటిలోనూ తన ప్రతిభను నిరూపించుకున్నారు. పండితుల నుండి పామరుల వరకు అందరిని అలరించిన విశిష్ట శైలి ఈయన సొంతం. వీరు కొన్ని వేల పాటలు రాశారు. వీరు ఎనిమిది నంది అవార్డులతో పాటు మొత్తం 14 అవార్డులు, ఒక జాతీయ పురస్కారం( మాతృ దేవో భవ చిత్రం...లో రాలిపోయే పువ్వా నీకు...) అందుకున్నారు. తెలుగు పాటకు శ్రీశ్రీ తర్వాత జాతీయ ఖ్యాతిని ఆర్జించి పెట్టింది వేటూరి నే. వీరు 'సిరికా కొలను చిన్నది','కొమ్మ కొమ్మకో సన్నాయి' వంటి రచనలు చేశారు. వీరు చివరిగా బద్రినాథ్ చిత్రానికి పాటలు రాశారు. 75 సంవత్సరాల వయస్సులో మే 22, 2010 న వీరు మరణించారు.

డా. జె.వి.ప్రమోద్ కుమార్
9490833108, పైడిమెట్ట.

# 1 నుంచి అంతర్వేది నర్సన్న కళ్యాణోత్సవాలు

అమలాపురం : అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి తిరు కళ్యాణోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని కలెక్టర్ మురళీధర్‌రెడ్డి అధికారులకు సూచించారు. కళ్యాణోత్సవ ఏర్పాట్లపై లక్ష్మీనరసింహస్వామి టూరిజం భవనంలో అధికారులతో జిల్లా ఎస్పీ నయీం అస్మీ, రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ పెదపాటి అమ్మాజీ, అమలాపురం ఆర్డీవో బిహెచ్. భవానీశంకర్‌తో సమీక్షా సమావేశంలో నిర్వహించారు. ఫిబ్రవరి 1నుంచి 10వ తేది వరకు జరిగే స్వామివారి తిరుకళ్యాణోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పూర్తిస్థాయిలోఓ ఏర్పాట్లను పటిష్టం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్య ఘట్టాలైన తిరుకళ్యాణం, రథోత్సవం, చక్రస్నానం వంటి ప్రధాన రోజుల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన రోజుల్లో పారిశుధ్య పరిరక్షణకు మున్సిపాలిటి నుంచి 50 మంది పారిశుధ్య కార్మికులను పంపించాలని అమలాపురం మున్సిపల్ కమిషనర్ కెవిఆర్‌ఆర్.రాజును ఆదేశించారు. తీర్థ మహోత్సవం రోజున చేపట్టబోయే కార్యక్రమాలను వైద్య, ఆరోగ్య, రవాణా, ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్, మత్స్యశాఖ తదితర అధకారులను అడిగి తెలుసుకున్నారు. సముద్ర స్నానాల వద్ద మత్స్యశాఖ తరుపున లైఫ్‌జాకెట్లు, బోట్లు ఏర్పాటుచేస్తున్నట్లు రాజోలు మత్స్యశాఖ అధికారులు తెలిపారు. జిల్లా ఎస్పి నయింఅస్మీ మాట్లాడుతూ కళ్యాణోత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు, కళ్యాణోత్సవాలకు తరలివచ్చే భక్తులందరికీ స్వామివారి దర్శనం కల్పించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ పెదపాటి అమ్మాజీ మాట్లాడుతూ కళ్యాణోత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. అమలాపురం డిఎస్పి షేక్ మసూమ్‌బాషా మాట్లాడుతూ అధిక బందోబస్తుతో పాటు కళ్యాణవేదిక వద్ద రెండంచెల భారీకేడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. కళ్యాణోత్సవాల అనంతరం తొక్కిసలాట జరగకుండా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఆలయ ఇన్‌చార్జ్, సహాయ కమిషనర్ ఎన్.చక్రధరరావు, డిపివో ఆర్.విక్టర్, సఖినేటిపల్లి, మలికిపురం మండలాల ఎస్‌ఐలు సురేస్, నాగరాజు, తహశీల్దార్ జయప్రకాష్‌బాబు, ఎంపిడివో త్రిశూలపాణి తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 1న రథసప్తమి మహోత్సవం

విశాఖపట్నం: అల్లిపురం వెంకటేశ్వర మెట్ట శ్రీ అలమేలు మంగమ్మ దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ సూర్యనారాయణస్వామి వారి దేవాలయంలో ఫిబ్రవరి 1వ తేదీ శనివారం ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు మాఘ మాసం సందర్భంగా రథసప్తమి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించుచున్నామని ఆలయ ధర్మకర్త యల్లపు హరికృష్ణ తెలియజేస్తున్నారు. 1వ తేదీ ఉదయం 6 గంటలనుండి ఉషాఛాయాదేవి సమేత శ్రీ సూర్యనారాయణస్వామి వారికి వైఖానస ఆగమ సాంప్రదాయంలో ఆలయ అర్చకులు పాణంగిపల్లి కేశవాచార్యులు స్వామి వారికి పంచామృతాభిషేకములు నిర్వహించి తదుపరి అష్టోత్తరము ప్రత్యేక పూజలు అమ్మవార్లకు కుంకుమార్చనలు ఆలయంలో అర్చనలు నిర్వహిస్తారు. పూజాది కార్యక్రమాలన్నియు విచ్చేయు భక్తులకు ఉచిత రీతిన నిర్వహించబడును. కావున భక్త మహాశయులు యావన్మంది రథసప్తమి రోజున ఉషాఛాయాదేవి సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించమని ఆలయ ధర్మకర్త యల్లపు హరికృష్ణ పత్రికా ప్రకటనలో కోరుచున్నారు.

# మున్సిపల్ ఓటర్ల జాబితా ప్రదర్శన

అమలాపురం : అమలాపురం పురపాలక సంఘ పరిధిలో 30వార్డుల తాజా ఓటర్ల జాబితాలను ప్రదర్శించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలో ఉన్న 30వార్డుల వారీ జాబితాలను ఫారం-6 ద్వారా మున్సిపల్, తహశీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లోని నోటీసు బోర్డులో ఉంచినట్టు మున్సిపల్ కమిషనర్ కెవిఆర్‌ఆర్.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. వెనుకబడిన తరగతుల ఓటర్లు, షెడ్యూల్డ్ కులాలు, తెగల ఓటర్లు, మహిళా ఓటర్ల వివరాలను ఆఖరి జాబితాలుగా రూపొందించి ఆయా కార్యాలయాల వద్ద ప్రదర్శనకు ఉంచామన్నారు. ఓసి పురుషులు 10,207, మహిళలు 10,071, బిసి పురుషులు 6989, మహిళలు 7243, ఎస్సి పురుషులు 2386, మహిళలు 2637, ఎస్టి పురుషులు 222, మహిళలు 232 పట్టణ ఓటర్లు ఆయా కార్యాలయాల వద్ద ఏర్పాటుచేసిన ఓటర్ల జాబితాలను పరిశోలించుకోవాలని సూచించారు.

# బోదవ్యాధి మాత్రలు మింగించే విధానంపై శిక్షణ

కాకినాడ: వచ్చేనెల 10వతేదీ జాతీయ బోవ్యాధి నివారణా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఫైలేరియా వైద్యాధికారి డా.ఎన్ సుమతి తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఫైలేరియా వైద్యాధికారి డా.ఎన్.సుమతి ఆధ్వర్యంలో డిఇసి, అల్బెండోజల్ మాత్రలు ్రమింగించే విధానంపై మంగళవారం ఎంపీహెచ్ఈఓ,పీహెచ్ఎన్, సిహెచ్ఓలకు ఫైలేరియా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఫైలేరియాను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. దీనిలో భాగంగా డిఇసి,అల్బెండజోల్ మాత్రలు మింగించే విధానం, తీసుకోవలసిన జాత్రలు వంటి అంశాలను వివరించారు.ఫిబ్రవరి 10న 'ఇవ్వొద్దు ఇంట్లో -వేద్దాం నోట్లో 'అనే నినాదంతో నిర్వహించే జాతీయ బోదవ్యాధి నివారణ కార్యక్రమాన్ని విజయవతం చేయాలని ఆమె కోరారు.అనంతరం డిఎల్ ఓ డా.ఆర్.రమేష్, కొమరగిరి వైద్యాధికారి డా.రుక్మిణిలు డిఇసి, ఆల్బెండజోల్ మాత్రలు చేతికి ఇవ్వకుండా మింగించే విధానం,బోదవ్యాధి నివారణా తదితర అంశాలపై శిక్షణనిచ్చారు.



# వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో వంగాపండుకు సన్మాన సభ



విశాఖపట్నం: మంగళవారం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగం చైర్మన్ వంగాపండు ఉషాకి సన్మాన సభ జరిగినది, ఈ కార్యక్రమం జిల్లా సాంస్కృతిక విభాగశీ అధ్యక్షురాలు. బయ్యవరపు రాధ , వంకాయలమారుతీ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి , విశాఖ నగర అధ్యక్షలు వంశీకృష్ణ శ్రీనివాస్, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, రవిరెడ్డి, పక్కి దివాకర్, మరియు , అనుబంధ కన్వీనర్‌లు పిలా వెంకటలక్ష్మి , బాకీ శ్యామ్ కుమార్ ,బోని శివరామకృష్ణ, రామన్న పాత్రుడు, సాగారిక, యువశ్రీ, శ్రీదేవి వర్మ, శశికళ, మరియు సాంస్కృతిక విభాగశీ కమిటీ, విజయకుమార్, కనకరత్నశీ, రినా, బీబీపాతిమా, జా,ఆదిలక్ష్మి, సమీర్, సిద్ధు, నైమ్,సాయిరాజు ,వైస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానలు పాల్గొని జయప్రదం చేశారు.

# శాసన మండలి రద్దు హర్షనీయం

## ఏపీ మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్



కాకినాడ : శాసన సభలో శాసన సభ మండలి రద్దు ఒక చారిత్రికమూన నిర్ణయమని, ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఆలోచన స్వాగ తించ దగ్గ పరిణామమని రాష్ట ప్రభుత్వ మాల ఉద్యోగుల సంఘం అధ్య క్షుడు నక్కా రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. శాసన మండలి రద్దు రద్దు వలన కొంత మంది ఎమ్మెల్సీలు బాధకు గురైనప్పటికీ ప్రభుత్వానికి రూ.3వందల కోట్లు నిధులు మిగులుతాయని రాజశేఖర్ అభిప్రాయంవ్యక్తం చేసారు.

రాష్ట్రంలో ఎస్సీలకు ఒక కమీషన్,ఎస్టీలకు మరొక కమీషన్‌తో రాష్ట్రంలో పేద విద్యార్థులకు సంక్షేమానికి ప్రత్యేక ఆంగ్లమాద్యమం ప్రవేశపెడుతు సీఎం జగన్ నిర్ణయాన్ని వ్యతిరేకించడం హేయమైన చర్యగా శాసన మండలి తీరు తేటతెల్లం అవగతం అవుతుందన్నారు.

# ఎఎంవిఐ రవికుమార్‌కు ఉత్తమ సేవా పురస్కారం



కాకినాడ : తూర్పు గోదావరి జిల్లా కత్తిపూడి రవాణా యూనిట్ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తు ఎవి.రవికుమార్‌కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది.71వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉపరవాణా కమీషనర్ సిహెచ్.ప్రతాప్ చేతుల మీదుగా ఈ సేవా పురస్కారం అందుకున్నారు.రవికుమార్ విధినిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ కలిగి ఉద్యోగిగా జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతులు గడించారు. ఈయన సేవలుకు ఉత్తమ పురస్కారం లభించడంపై డిటిసి ప్రతాప్, సహోద్యోగులు, సిబ్బంది, పలువురు నాయకులు రవికుమార్‌ను అభినందించారు.

# విజయలక్ష్మి సేవలు అభినందనీయం : ప్రిన్సిపాల్ డా.కృష్ణారావు

కాకినాడ: క్రమశిక్షణ కలిగిన ఉద్యోగిగా విజయలక్ష్మి అందించిన సేవలు అభినందనీయమని పీఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి ఎస్ ఆర్ కృష్ణారావు పేర్కొన్నారు. కళాశాలలో సుదీర్ఘకాలం రికార్డ్ అసిస్టెంట్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించి పదవీ విరమణ చేయనున్న సందర్భంగా డి.విజయలక్ష్మిని ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ క ృష్ణారావు మాట్లాడుతూ ఆమె విశ్రాంత జీవితం సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విజయలక్ష్మిని పూలమాలలు వేసిఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్స్ పి.చంద్రరావు, సోమశేఖర రావు, జ్యోతుల రాంబాబు,కార్యాలయ బాధ్యులు నక్కా రాజశేఖర్, అధ్యాపకులు గోవింద్, కె వివి సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.



# సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి కూరగాయలు బహూకరణ

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి తూ.గో.జిల్లా జగ్గంపేట మండలం యల్లమిల్లి గ్రామానికి చెందిన గండి.సత్యనారాయణ కొత్తిమీర 75 కేజీలు,అరటిగెలలు 100 కేజీలు,ఆనపకాయలు 7 కేజీలు,టమాటో 65 కేజీలు బహుకరించారు.ఈ సందర్భంగా దాతను దేవస్థానం అధికారులు అభినందించారు.

# కాత్రేనికోనలో గ్రామ సభలు.. పథకాలగురించి వివరించిన అధికారులు..

కాత్రేనికోన : కాత్రేనికోన మండలంలో మంగళవారం అధికారులు మండలంలో వైయస్సార్ నవశకం సందర్భంగా మండలంలోని 22గ్రామ సచివాలయాలనందు గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ సభలో పథకాలకు అర్హులజాబితా,అనఅర్హులజాబితాలను గ్రామ సభలయందు ఉంచామని ఎంపీడీవో అప్పారావు తెలిపారు.వైయస్సార్‌పెంన్షన్‌కానుక,వైయస్సార్‌ఆరోగ్యశ్రీకార్డులు,రేషన్‌కార్డులు,అమ్మవడి,వివిధపథకాలగురించి పథకాలకు సంబంధించి గ్రామసభలు నిర్వహించామని కాత్రేనికోన మండల ఎంపీడీవోతెలిపారు.అనంతరం పథకాల యొక్క విధివిధానాల గురించి వివరించారు. మండలంలో పించన్‌కు సంబంధించి పది ఎకరాలు ఉందని వస్తే కాత్రేనికోన తహశీల్దారువద్దనుండి, నాలుగు చక్రాలవాహనం ఉందని వస్తే ఆర్టీవో వద్దనుండీ,ఇన్‌కంటాక్స్ కడుతున్నారని వస్తే ఐటీవో వద్దనుండీ,ఎలక్ట్రికల్ బిల్‌పైయూనిట్లు 300 దాటితేసంబంధిత ఎలక్ట్రికల్‌ఏఈ వద్దనుండీ సర్టిఫికెట్ ప్రొడ్యుస్ చేస్తే ఎంపీడీవోగారి లాగిన్‌లో అఫ్‌లోడ్ చేసి మరలాతిరిగి పునరుద్దరించబడుతాయని ఎంపీడీవోఅప్పారావు తెలిపారు. ఈకార్య క్రమములో కాత్రేనికోన మండల తహశీల్ధారు ప్రసాద్ మాట్లాడుతూ పైనిబంధనలన్నీ రేషన్‌కార్డులకూ వర్తిస్తాయనీ తీసుకునివస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమములో యేడిదసుబ్బు, సంసాని నాగేశ్వరరావు, నాతికిషోర్,నల్లానరసింహమూర్తి, ఎమ్.అప్పాజీ,సచివాలయసిబ్బంది తదితరులు పాల్గన్నారు.

# సచివాలయ ఉద్యోగులకు కంప్యూటర్లు అందజేత



కోటవురట్ల : సచివాలయ ఉద్యోగులకు 19 కంప్యూటరు అందజేసినట్లు ఎంపిడిఒ సువర్ణ రాజు తెలిపారు. ఈ మేరకు సిబ్బందికి మంగళవారం కంప్యూటర్లను అందజేశారు.

ఈ సంద ర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ సచి వాలయ ఉద్యోగులు, వాలంటీర్లు సేవా దృక్పదంతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. త్వరలో సచివాలయాల్లో బయో మెట్రిక్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.

విధి నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఈఒపిఆర్‌డి కొండలరావు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌలు రైతుపై కేసులు నమోదు

గొలుగొండ : మండలంలో గుండుపాల గ్రామంలో భూమి యాజమానిని దౌర్జన్యం చేస్తున్న కౌలు రైతుపై కేసు నమోదు చేసినట్లు గొలుగొండ ఎస్సై నారాయణరావు తెలిపారు. కాగితపు అప్పల సత్యవతి ఫిర్యాదు మేరకు దాలబోయిన లక్ష్మీ, ఆమె కుమారులు దాలబోయిన శ్రీనివాసరావు, దాలబోయిన నానాజీ, దాలబోయిన అర్జున, దాలబోయినరాజు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. యాజమానిపై దౌర్జనం చేసినందుకు కేసు నమోదు అయిందన్నారు.

# కియా మోటర్స్‌లో ఉద్యోగ మేళా

భీమునిపట్నం: తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో జిల్లాలోని డిప్లొమా పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువకుల కొరకు అనంతపురం జిల్లాలోని కియా మోటార్స్ అనుబంధ సంస్థల్లో ఉద్యోగాలకు ఈనెల 30వ తేదీన ఉదయం 9 గంటలకు ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి పి బి సాయి శ్రీనివాస్ తెలియజేశారు డిప్లమో పాలిటెక్నిక్ లో ఏదైనా బ్రాంచ్ పూర్తి చేసి 18 నుండి 25 సంవత్సరాల లోపు యువత ఈ పరీక్షకు అర్హులు అని తెలియజేశారు ఆసక్తిగల యువకులు మాత్రమే రిజిస్ట్రేషన్ కొరకు ఈ క్రింది వెబ్ సైట్ డబ్ల్యు డబ్ల్యు డాట్ ఏపీ ఎస్ ఎస్ డి సి డాట్ ఇన్ లోకి వెళ్లి అక్కడ కియో మోటార్స్ పై క్లిక్ చేయాలి ఏపీ ఎస్ ఎస్ డి సి మొబైల్ యాప్ ద్వారా కూడా రిజిస్టర్ చేసుకోవచ్చుని ఆన్లైన్ ద్వారా పరీక్ష లో పాల్గొనే యువకులు ఆధార్ కార్డు జిరాక్స్ మార్క్ మెమోస్ బయోడేటా ఫామ్ కాపీలను మరియు లాగిన్ లోకి వెళ్లి అడ్మిట్ కార్డులను డౌన్లోడ్ చేసి తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు ఇతర వివరాలకు7389826953, 6301574739 మరియు టోల్ ఫ్రీ 18004252422ను సంప్రదించాలని కోరారు

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి వికేంద్రీకరణతోనే సాధ్యం

## ఏయూ ఆర్ట్స్ కళాశాల చీఫ్ వార్డెన్ డా॥ పేటేటి ప్రమానందం



ఆంధ్ర విశ్వకళాపరిషత్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి 13 జిల్లాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో విశాఖపట్నం జిల్లాలో పరిపాలనా రాజధాని ప్రవేశపెట్టడం జరిగిందని ఆర్ట్స్ కళాశాల ఛీఫ్ వార్డెన్ డా॥పేటేటి ప్రేమానందం తెలియజేశారు. ఈ నేపథ్యంలో పరిపాలనా వికేంద్రీకరణ వలన ప్రయోజనాలను విద్యార్థులకు అవగాహన కల్పించుటకు వై.యస్.ఆర్.స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బి.కాంతారావు ఆధ్వర్యంలో ఏ.యూ., టి.ఎల్.ఎన్. సభా హాల్‌లో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డా. ప్రేమానందం మాట్లాడుతూ పరిపాలనా రాజధానిగా విశాఖపట్టణాన్ని ప్రకటించడం చాలా అభినందనీయమని, విశాఖపట్టణాన్ని అన్ని విధాల రోడ్డు, రవాణా, విమాన, జలరవాణా అన్ని సౌకర్యాలు ఉన్నాయని, అన్ని రాకల మౌలికవసతులు ఈ నగరానికి ఉన్నాయన్నారు.

ప్రముఖ రాజకీయ విశ్లేషకులు కె.రవి, ప్రొ॥కె.వెంకటరావు, అకడమిక్ డీన్, ప్రొ॥కె.షారోన్‌రాజు, యు.జి.బోర్డు ఆఫ్ ఛైర్మన్, ప్రొ॥కె.జాన్, డా॥పేటేటి ప్రేమానందం, డా॥వి.సిద్ధయ్య, డా॥రమేషు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రముఖ రాజకీయ విశ్లేషకులు కె.రవికుమార్ మాట్లాడుతూ వికేంద్రీకరణ ద్వారానే 13 జిల్లాలు సమగ్రాభివృద్ధి చెందుతాయని, విశాఖపట్టణానికి పరిపాలనా రాజధానిగా ప్రకటించి తరతరాలుగా వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూనుకున్న మొట్టమొదటి వ్యక్తి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని అన్నారు.

యు.జి.బోర్డు ఛైర్మన్ ప్రొ॥కె.షారోన్ రాజు మాట్లాడుతూ వికేంద్రీకరణవలన 13 జిల్లాలు అభివృద్ధి చెంది భవిష్యత్ ప్రాంతీయ ఉద్యమాలు రాకుండా ఈ వికేంద్రీకరణ దోహదం చేస్తుందని అన్ని అన్నారు. ప్రొ॥కె.జాన్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధే ధ్యేయంగా జగన్‌మోహన్ రెడ్డి చారిత్రక నిర్ణయం తీసుకున్నారని, పరిపాలనా రాజధానిగా విశాఖపట్నం రావడం వలన సాఫ్ట్‌వేర్, ఫార్మసీ కంపెనీలు వచ్చి వందలాది మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. విద్యార్థివిభాగం జిల్లా అధ్యక్షుడు బి.కాంతారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా విశాఖపట్టణాన్ని పరిపాలనా రాజధానిగా ప్రకటిస్తే చంద్రబాబు తన సామాజిక వర్గం, తన బినామీల కోసం అమరావతి రాజధాని కావాలని కృత్రిమ ఉద్యమం చేయటం దారుణం. ఉత్తరాంధ్ర ప్రజల ఓట్లతో గెలిచినటువంటి ఎం.ఎల్.ఏ. ఎం.ఎల్.సి. ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను కించపరచటం దారుణం. ఈ కార్యక్రమాలలో వై.యస్.ఆర్.విద్యార్థి విభాగం, ఏ.యూ.అధ్యక్షలు బి.మోహన్‌బాబు, రాష్ట్రకార్యదర్శులు కుమారస్వామి, ఎమ్.సురేష్, ఎమ్.కళ్యాణ్, విద్యార్థి నాయకులు, సిహెచ్. క్రాంతికిరణ్, రంజిత్, సాయికృష్ణ, నిషేక్, భరత్, లీలాకృష్ణ, విజయకృష్ణ, అశీశ్, తరుణ్, మాధవరెడ్డి, శివ, వెంకటేష్, చందు, విజయ్, నవీన్‌దాస్, రాజశేఖర్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏకశిలా నగరంలో కోదండరాముని బ్రహ్మోత్సవాలు



వైఎస్సార్ కడప: రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఏకశిలా నగరంలో కోదండరాముని బ్రహ్మోత్సవాలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వారు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి 11వ తేదీ వరకూ అంగరంగ వైభవంగ నిర్వహించే సీతారాముల కళ్యాణ మహోత్సవం 11వ తేదీన పుష్పయాగం, ఏకాంత సేవతో ముగియనున్నాయి.

1వ తేదీనాడు సీతారామలక్షణులకు వ్యాసాభిషేకం చేస్తారు.

2వ తేదీన ఉదయం ద్వాజారోహనం, రాత్రి శేష వాహనం.

3న ఉదయం వేణుగాన అలంకారం
రాత్రి హంస వాహనం.

4న ఉదయం వటపత్రా సాయి అలంకారం
రాత్రి సింహవాహనం .

5న ఉదయం వవనీత కృష్ణ అలంకారం
రాత్రి హనుమంత సేవ .

6న ఉదయం మోహిని అలంకారం
రాత్రి గరుడసేవ.

7న రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వరకు సీతారాముల కళ్యాణం మహోత్సవం.

8న రథోత్సవము.

9న ఉదయం కాళీయమర్దన అలంకారం
రాత్రి అశ్వవాహనం.

10న ఉదయం చక్రస్నానం
సాయంత్రం ధ్వజావరోహణం.

11న సాయంత్రం పుష్పయాగం,
రాత్రి ఏకాంత సేవతో ముగుస్తాయి.

# బోడో సంస్థలతో కేంద్రం ఒప్పందం

న్యూఢిల్లీ: గత కొన్ని దశాబ్దాలుగా అస్సాంలో ప్రత్యేక బోడోలాండ్ కోసం పోరాడుతున్న ప్రత్యేక బోడో ఉద్యమ సంస్థలతో కేంద్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. బోడోలాండ్ ప్రజలకు ప్రత్యేక రాజకీయ, ఆర్థిక హక్కులను కల్పిస్తామని ప్రభుత్వం హామీనిచ్చింది. అస్సాంలో ప్రధాన తీవ్రవాద సంస్థ నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఆఫ్ బోడోలాండ్ (ఎన్‌డీఎఫ్‌బీ), ప్రత్యేక బోడో రాష్ట్రం కోసం పోరాడుతున్న ఆల్ బోడో స్టూడెంట్స్ యూనియన్ (ఏబీఎస్‌యూ)లతో ప్రభుత్వం ఒప్పందంపై సంతకాలు చేసింది. ఒప్పందంపై సంతకాలు చేసినవారిలో యునైటెడ్ బోడో పీపుల్స్ ఆర్గనైజేషన్ ఉంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో ఈ త్రైపాక్షిక ఒప్పందంపై అస్సాం సీఎం శర్బానంద సోనోవాల్, ఎన్‌డీఎఫ్‌బీ, ఏబీఎస్‌యూ నాయకులు, హోంశాఖ జాయింట్ సెక్రటరీ సత్యేంద్ర గార్గ్, అస్సాం చీఫ్ సెక్రటరీ కుమార్ సంజయ్ క్రిష్ణ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడారు.



రాజ్యసభ సభ్యుడు వి విజయసాయిరెడ్డి మంగళవారం నగరానికి విచ్చేసిన సందర్భంగా సంపత్ వినాయకుని గుడి అర్చకులు విజయసాయిరెడ్డిని మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజును ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఇరువురుకి స్వామి వారి చిత్రపటాలను అందజేశారు.

### నూతన టెక్నాలజీని వినియోగించుకుని

# కళలను పునరుద్ధరించుకోవాలి

## యడ్ల గోపాలరావును ఘనంగా సత్కరించిన డాక్టర్ అంబేద్కర్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. రాంజీ



శ్రీకాకుళం : భారత ప్రభుత్వంచే 'పద్మశ్రీ' అవార్డునకు ఎంపికైన ప్రముఖ రంగస్థల కారకుడు, 'కలియుగ నక్షత్ర' యడ్ల గోపాలరావును మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో ఘనంగా సత్కరించారు. వర్శిటీ జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆత్మీయ తొలి సత్కారంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డా.బి.ఆర్.ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.రాంజీ మాట్లాడుతూ తనకు లభించిన ఈ పురస్కారంలో జిల్లా ఖ్యాతిని, నాటక రంగ విశిష్టతను, తెలుగువారి ప్రతిభను యడ్ల గోపాలరావు చాటి చెప్పారని ప్రశంసించారు. మొస్త్రందరాడ అనే కుగ్రామంలో పుట్టి తన ప్రతిభాపాటవాలు, అకుంఠిత దీక్షలో జాతీయ స్థాయి గుర్తింపు పొందిన యడ్ల గోపాలరావు నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమన్నారు. ప్రస్తుత నూతన టెక్నాలజీని వినియోగించుకొని, నాటి కళలు, సంస్కృతిని బతికించుకోవాలని సూచించారు. విశ్వవిద్యాలయంలో కూడా పెర్ఫర్మింగ్ ఆర్ట్స్ అకాడమీ ఏర్పాటుకు కృషి చేయనున్నామని తెలిపారు.

'పద్మశ్రీ' అవార్డు గ్రహీత యడ్ల గోపాలరావు మాట్లాడుతూ ఈ పురస్కారం తన బాధ్యత మరింత పెంచిందన్నారు. ఈ అవార్డు, జిల్లా ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానన్నారు. నేటి తరం, కళలను బతికించుకునేందుకు కొంత సమయాన్ని అయినా కేటాయించాలని కోరారు. 'సత్యహరిశ్చంద్ర'తో పాటు పలు పౌరాణిక ఘట్టాలను స్వల్ప నిడివితో, ప్రజల భాషలో రూపొందించి సామాజిక మాధ్యమాలు ద్వారా వ్యాప్తి చేసే పనిలో ప్రస్తుతం నిమగ్నమయి వున్నానని తెలిపారు.

వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య కె.రఘుబాబు మాట్లాడుతూ మన కళలు, సంస్కృతి ఆచారాలు కాపాడిన వారిని గౌరవించుకోవడం మన బాధ్యత అని అభిప్రాయపడ్డారు. భాష, సంస్కృతి, కళల ద్వారానే సమాజంలో విలువలు కొనసాగుతాయన్నారు. వర్శిటీ అకడమిక్ అఫైర్స్ డీన్ ఆచార్య బి.అడ్డయ, జర్నలిజం విభాగం డా.జి.లీలా వర ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు ఎస్.జోగినాయుడు తదితరులు మాట్లాడారు. జర్నలిజం విభాగం అధ్యాపకులు డా.ఆర్.తిరుపతిరావు, డా.పి.పద్మ, యూనివర్శిటీ తెలుగుశాఖ అధ్యాపకులు డా.పి.లక్ష్మణరావు, డా.కె.ఉదయ్‌కిరణ్ తదితరులు, ఈ రెండు విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం యడ్ల గోపాలరావుకు శాలువాతో సత్కరించి యూనివర్శిటీ తరపున జ్ఞాపికను వీసీ ఆచార్య రాంజీ అందజేశారు.






# ప్రజోపయోగ కార్యక్రమాలకు ప్రభుత్వం అండదండలు ఉంటాయి

## ప్రగతిభారతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన యంపీ విజయసాయిరెడ్డి



సాగర్‌నగర్: ప్రజాప్రయోగార్థం ఏర్పాటైన ప్రగతి భారతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక పెద్దరుషికొండ ప్రాంతంలోని స్వర్ణభారతినగర్‌లో జివిఎంసి పార్కు ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎం.పీ. (రాజ్యసభ సభ్యులు) విజయసాయిరెడ్డి హాజరయ్యారు. పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులతో కలిసి విజయసాయిరెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో విజయసాయి రెడ్డి మాట్లాడుతూ ప్రజావసరాల నిమిత్తం చేస్తున్న పలు సేవా కార్యక్రమాలకు తమ ప్రభుత్వం అండదండలు ఎల్లప్పుడూ వుంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ వృత్తినైపుణ్యత శిక్షణా కోర్సులు ప్రగతిభారతి ఫౌండేషన్ ట్రస్టు ఆశయాల్లో భాగంగా నిరుద్యోగ యువతకు వివిధ రంగాల్లో, వివిధ పోటీ పరీక్షల్లో రాణించేలా వృత్తి నైపుణ్యత శిక్షణలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. డాక్టర్ బుల్లయ్య కాలేజ్ వేదికగా వృత్తినైపుణ్యత శిక్షణా సంస్థను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో (1) రిటైల్ సేల్స్ అసోసియేట్ (2) ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (3) ఎక్క టెక్నీషియన్ (4) ప్లబోటమీ టెక్నీషియన్ వంటి వైద్య రంగాల్లో శిక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అంతేకాకుండా యువతకు ప్రోత్సాహానిచ్చేలా ఫిబ్రవరి నెలలో డ్రైవింగ్ లో శిక్షణ కల్పించనున్నట్టు తెలిపారు. స్త్రీ, పురుషులు ఈ శిక్షణలో పాల్గొనవచ్చునని, ఎటువంటి రుసుం చెల్లించాల్సినవసరం లేదని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గుడివాడ అమర్‌నాథ్, తిప్పల నాగిరెడ్డి, నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, సీఎంఆర్ గ్రూప్స్ అధినేత మావూరి వెంకట రమణ, ఎస్.ఆర్. గ్రూప్స్ అధినేత గోపీనాథ్ రెడ్డి మరియు పలువురు ప్రముఖులు, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com